APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



చంద్రబాబు ఏంది మీ రాజకీయ కుల లొల్లి

2లో



తెలుగు జాతి ముద్దుబిడ్డ స్వర్గీయ ఎన్టీఆర్

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 19-01-2025 | సంపుటి : 15 | సంచిక : 187 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



# అమాత్యులకు క్లాస్ పీకిన కేసీ వేణుగోపాల్

- ఏఐసీసీ సొంత సోర్సెస్ ద్వారా ప్రోగ్రెస్ రిపోర్టు ఆధారంగా క్లాస్!
- ఎవరెవరు ఏం చేస్తున్నారో? తన వద్ద పూర్తి ఇన్ఫర్మేషన్ ఉంది
- మంత్రులపై ఆగ్రహం! తీరు మార్చు కోక పోతే చర్యలు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్ర మంత్రులపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సీరియస్ ఐనట్టు తెలిసింది. మూడు రోజుల క్రితం ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి సీఎం సహా మంత్రులు, కీలక నేతలు హాజరయ్యారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత కేసీ వేణుగోపాల్ ఇంట్లో నిర్వహించిన మీటింగ్‌లో మినిస్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మెజార్టీ మంత్రుల పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు టాక్. ఒక్కో మంత్రి పేరును ప్రస్తావిస్తూ వచ్చిన ఫిర్యాదులను చదివి వినిపించినట్టు సమాచారం. ఎవరెవరు ఏం చేస్తున్నారో? తన వద్ద పూర్తిఇన్ఫర్మేషన్ ఉన్నదని ఇప్పటికైనాపనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించినట్టు తెలిసింది.

**ఏఐసీసీ సొంత సోర్సెస్ ద్వారా ప్రోగ్రెస్ రిపోర్టు ఆధారంగా క్లాస్**

ప్రభుత్వం, మంత్రుల పనితీరుపై ఏఐసీసీ తన సొంత సోర్సెస్ ద్వారా ప్రోగ్రెస్ రిపోర్టు తెప్పించుకున్నట్టు తెలిసింది. ఆ రిపోర్టు ఆధారంగా ఒక్కో మంత్రి పనితీరుపై కేసీ వేణుగోపాల్ క్లాస్ తీసుకున్నట్టు ప్రచారం జరుగుతున్నది. మెజార్టీ మంత్రుల పనితీరు సరిగా లేదని, పార్టీ ఎజెండాను పక్కన పెట్టి, ప్రత్యేక ఎజెండాతోనే పనిచేస్తున్నారని సీరియస్ అయినట్టు సమాచారం. సొంత సామ్రాజ్యం నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఒక్కో మంత్రిపై వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావించడంతోపాటు సీరియస్‌గా కౌన్సెలింగ్ ఇచ్చారు.



## దుబ్బాక కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత


2లో

# ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక షురూ!

- లబ్ధిదారులను గుర్తించి దిశగా క్షేత్ర స్థాయిలో కొనసాగుతున్న సర్వే!
- క్షేత్రస్థాయి పరిశీలన మొదలుపెట్టిన క్రమంలో లబ్ధిదారుల్లో ఆశలు
- అనర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తే అధికారులపై కఠినచర్యలు
- లబ్ధిదారుల ఎంపిక అధికారులకు కత్తిమీదసాముగానే మారిన నేపథ్యం
- రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే రైతుభరోసాకు భూ సర్వే
- కొత్తగా భూమి లేని వ్యవసాయ కూలీలలో ఆత్మీయ భరోసా ఎందరికో?
- దశాబ్దకాలంగా లబ్ధిదారులు ఎదురు చూస్తున్నరేషన్ కార్డులపై ఆశలు
- ఇళ్ళులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు కసరత్తు పూర్తి!
- ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కార్యాచరణ
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో ఉత్తర్వుల జారీకి ఆదేశాలు
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రొసీడింగ్‌ల పంపిణీకి ఏర్పాట్లు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంక్షేమపథకాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మొదలైన నేపథ్యం. క్షేత్రస్థా యి పరిశీలన మొదలుపెట్టిన క్రమంలో లబ్ధిదారుల్లో ఆశలు కలిగాయి. మరోవైపు సర్వేలో అనర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తే జిల్లాకలక్టర్‌స్థాయినుంచి కిందిస్థాయి వరకుచర్యలుఉంటాయనిమంత్రులు హెచ్చరించిననేపథ్యంలోలబ్ధిదారుల ఎంపిక అధికారులకు సవాలుగా మారింది. జనవరి 26 నుంచి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, తెల్ల రేషన్ కార్డుల పంపిణీచేపట్టనున్న క్రమంలో సర్వేకు సంబంధించినషెడ్యూల్ జారీ చేశారు సర్వేకు సంబంధించి జిల్లా కలక్టర్ లు కార్యాచరణ రూపొందించి మార్గనిర్దేశనం చేశారు.గురువారం ప్రారంభమైన సర్వే ఈనెల 20వ తేదీ వరకు గ్రామస్థాయిలో పంచాయతీ, రెవెన్యూ, వ్యవసాయ, హౌసింగ్, బృందాలు అధికారులు ఉద్యోగులు సర్వే చేయనున్నారు. సర్వే ప్రకారం తయారైనముసాయిదాజాబితాలను 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికను చేసి 25న పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించనున్న నేపథ్యం.జనవరి26 రిపబ్లిక్ డే సందర్భంగా లబ్ధిదారులకు పథకాలు చేరువ



కానున్నాయి. రైతులకుపెట్టుబడి సాయం అందించే రైతుభరోసాకు భూ సర్వే రైతులకు పెట్టుబడి సాయం అందించడానికి రైతు భరోసాకు సంబంధించిఇప్పటికే మార్గదర్శకాలు ప్రభుత్వం జారీ చేసింది. యాసంగి నుంచి రైతు భరోసాతో పాటు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అందించనున్నట్లు సమాచారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎకరానికి రెండు సీజన్లకు కలిపి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి రూ 6వేల చొప్పున అందించనుంది.

**లబ్ధిదారులను గుర్తించి దిశగా క్షేత్ర స్థాయిలో కొనసాగుతున్న సర్వే!**

ఇందుకోసం క్షేత్రస్థాయిలో సర్వేను చేపట్టి కొనసాగిస్తున్నారు. గతంలో ఎలాంటి నిబంధనలు లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల ప్రకారం భూమి సాగులోఉన్న లేకపోయినా పెట్టుబడి సాయం అందించేవారు. ఈసారి ప్రభుత్వం రైతు భరోసాలో వ్యవసాయ భూములకు మాత్రమే భరోసాను అందించనున్నారు.రాళ్లు, రప్పలు, రియల్ వెంచర్లు, గుట్టలు, నాలా కన్వనర్షన్‌భూములకు భరోసా దూరం కానుంది. వీటిని గుర్తించే దిశగా క్షేత్ర స్థాయిలో సర్వేను చేపట్టనున్నారు.ఈ వివరాలను కూడా ప్రధానంగా పరిగణలోకి తీసుకోనున్నారు.ఎంత మందికి లబ్ధి చేకూరుతుందోననే అశలతో రైతులు ఉన్నారు.

**కొత్తగా భూమిలేని వ్యవసాయకూలీలలో ఆత్మీయ భరోసా ఎందరికో?**

ప్రభుత్వం కొత్తగా భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మఆఅత్మీయ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టింది.ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండి ఏడాదిలో 20 రోజుల ఉపాధి పనులకు వెళ్లిన భూమిలేని వ్యవసాయ కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తించనుంది. కుటుంబంలోఒకరికిమాత్రమే ఏడాది కి రూ. 12 వేలు రెండువిడతలుగా అందించనున్నారు. వీరిలో అర్హులను గుర్తించనున్నారు. డీఆర్‌డీఏకు సంబంధించి మండల, గ్రామస్థాయి బృందాలు అర్హులను గుర్తిస్తున్నారు.

**దశాబ్ధకాలంగా లబ్ధిదారులు ఎదురు చూస్తున్నరేషన్ కార్డులపై ఆశలు**

కొత్తరేషన్ కార్డులకోసం దశాబ్ధకాలం గాలబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు అరు గ్యారంటీల దరఖాస్తుల సందర్భంగా కూడా రేషన్

మిగతా 2వ పేజీలో...




2లో

## రేవంత్ గారూ!మీ కోతలు తర్వాత ముందు జీతాలివ్వండి. హరీశ్ రావు

- ప్రభుత్వానికి చిరుఉద్యోగుల కష్టాలు కన్పిపించకపోవటం దురదృష్టకరం
- కుర్చీని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడంతప్పచేసింది లేదు

# సవాళ్లు, ప్రతి సవాళ్లతో వేడెక్కిన ఆదిలాబాద్ కబ్జా పాలిటిక్స్!

- ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడెక్కుతున్న రాజకీయాలు!
- ఖబ్జా రాజకీయాలు కాస్తా హాట్ టాపిక్!
- కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కంది ఎమ్మెల్యే శంకర్‌ల మధ్య మాటల యుద్ధం
- ఎమ్మెల్యే కబ్జా కోరంటూ కంది వ్యాఖ్యలు
- అసలు ఖబ్జాలు చేసేదే ఆయనే అంటున్న ఎమ్మెల్యే శంకర్!




**నీలగిరివార్త - ఆదిలాబాద్ :**
ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతో ప్రస్తుతం రాజకీయం వాడిగా, వేడిగా సాగుతోంది. మరీ ముఖ్యంగా ఆదిలాబాద్ ?నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాస రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ల మధ్య మాటల యుద్ధం రోజు రోజుకు పెరుగుతుంది. ఎమ్మెల్యే ఖబ్జా కోరంటూ కంది వ్యాఖ్యాని స్తుండగా, అసలు ఖబ్జాలు చేసేదే ఆయన అంటూ ఎమ్మెల్యే దుమ్మెత్తిపోస్తున్నారు. ఇలా ఇద్దరూ ఒకరిపై ఒకరు మాటల బాణాలు విసురుకుంటూ ఆదిలాబాద్ రాజకీయాన్ని వేడెకిస్తున్నారు కంది శ్రీనివాస్ రెడ్డి విలేఖరుల సమావేశం పెట్టి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే, మరుపటి రోజు ఎమ్మెల్యే తిరిగి విలేఖరుల సమావేశం నిర్వహించి భూ ఖబ్జా ఆరోపణలు ఖండిచమే కాకుండా, అసలు ఖబ్జాదారు కంది శ్రీనివాసేనని, డొల్ల కంపెనీలు పెట్టి తాను మోసాలకు పాల్పడలేదని పరోక్షంగా ఆయనపై ధ్వజమెత్తారు.





ఎమ్మెల్యే పాయల్ శంకర్ పెద్ద ఎత్తున భూ ఖబ్జాలకు పాల్పడ్డారని కంది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. దాదాపు 400 కోట్ల విలువైన భూమిని మింగేసిన శంకర్, కబ్జాల్లో నెంబర్ వన్ అంటూ దుయ్యబట్టారు తెలంగాణలో ఇంత పెద్ద ఎత్తున భూదందా చేసిన వారిలో మన ఎమ్మెల్యే ఫస్ట్ అన్నారు ప్రభుత్వ భూమినే అల్లుడి పేర ఖబ్జా చేసి పార్టీ ఆఫీస్ కోసం అదే పార్టీకి అమ్మిన చరిత్ర పాయల్ శంకర్‌దని ఎద్దేవా చేసారు.ఎన్నికల సమయంలోను తప్పుడు అఫిడవిట్ సమర్పించారని దుయ్యబట్టారు. కొంత మంది భాగస్వాములు అనుచరులతో కలిసి ఆదిలాబాద్‌లో భూమాఫియా నడిపిస్తున్నారని ఆరోపించారు. ల్యాండ్ సెటిల్ మెంట్లు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎమ్మెల్యే భూ బాగోతాన్ని, సంబంధించిన రుజువులను సీఎం రేవంత్ రెడ్డికి, బీజేపీ అధిష్టానికి కూడా పంపిస్తామన్నారు. ఆయన దోచుకున్న భూములను వెనక్కి తీసుకుంటే 35 వేల మంది పేదలకి ఇంటి సమస్య తీర్చవచ్చని దుయ్యబట్టారు ఎమ్మెల్యే పాయల్ శంకర్ సైతం దీనికి ధీటుగా స్పందించారు. అవి కేవలం ఆరోపణలు తప్ప ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపారేశారు. అప్పటి కలక్టర్ అహ్మద్ బాబు హయాం లో ఎన్వోసీ ఇచ్చిన భూమినే తన అల్లుడు కొనుగోలు చేశాడని ఇందులో ఖబ్జా ఎక్కడ ఉందన్నారు. డొల్లకంపెనీలు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసే నైజం తనది కాదని, న్యాయంగా ఆస్తులు సంపాదించడం

మిగతా 2వ పేజీలో...



## త్వరలో సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ
- ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో పెట్టండి
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్యాచరణ

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ఇందుకోసం విధివిధానాలను తక్షణమే రూపొందించి, ఎంపిక, పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తదితర అంశాలపై సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. గతంలో వీఆర్ ఓ,వీఆర్‌ఏలుగా పనిచేసిన వారికి పరీక్ష నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ

మిగతా 2వ పేజీలో...

# రేవంత్ గారూ!మీ కోతలు తర్వాత ముందు జీతాలివ్వండి. హరీశ్ రావు

- ప్రభుత్వానికి చిరుఉద్యోగుల కష్టాలు కన్పిపించకపోవటం దురదృష్టకరం
- కుర్చీని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడంతప్పచేసింది లేదు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ! మీరూ ఢిల్లీలో కోతలుకోయడం మాని తెలంగాణ లో ఉద్యోగులకు జీతాలివ్వండి అంటూ బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు కోరారు. మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్నారని మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిరు ఉద్యోగులకష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ఉద్యోగులు,నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక కష్టాలు పడుతున్నారన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేలాదిమంది చిరు ఉద్యోగులు తమకు వేతనాలు చెల్లించాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో చిరు ఉద్యోగులకు కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుర్చీని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామని డబ్బా కొట్టుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి సారించాలన్నారు.



# దుబ్బాక కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత

**ఓడిన వ్యక్తిని సభపైకి పిలవడం పై ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అభ్యంతరం, ఇరువర్గాల కాంగ్రెస్ కార్యకర్తలమధ్య తోపులాట**

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**

దుబ్బాక కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మంత్రి కొండా సురేఖ పాల్గొన్న ఈ సభలో గందరగోళం నెలకొంది. ఓడిపోయిన అభ్యర్థిని సభ వేదిక పైకి పిలిచిన ప్రభుత్వ అధికారులు.. చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. చేగుంట మండలం వడియారం గ్రామంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. సభా వేదికపై దుబ్బాక నుండి పోటి చేసి ఓడిపోయిన వ్యక్తి కూర్చున్నారు కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. చిల్లర రాజకీయాలు మానుకోవాలని, ప్రోటోకాల్ పాటించాలని సూచించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. దౌర్జన్యానికి ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.

# నదుల అనుసంధానంతోనే కరువు దూరం

**మైదుకూరు పర్యటనలో సిఎం చంద్రబాబు**

**కడప - నీలగిరివార్త :** నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని చెప్పారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలిస్తామని అన్నారు. కడప జిల్లా మైదుకూరులో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. 'స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ రైతులు మీసం తిప్పేలా చేస్తామని అన్నారు. బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవితాశయమని ఉద్ఘాటించారు. వేంకటేశ్వర-స్వామి పాదాల వరకు గోదావరి నీరు తీసుకువస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ÷ూను కూడా రాయలసీమ బిడ్డనే అని గుర్తుచేశారు. నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని తెలిపారు.కడప స్టీల్‌ఎ÷-లాంట్ కూడా పూర్తి చేస్తామన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తిచేసి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ నెల చివర్లోనే వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని అన్నారు. గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు అని పేర్కొన్నారు.

# తెలుగు జాతి ముద్దుబిడ్డ స్వర్గీయ ఎన్టీఆర్ : గూడూరి ఎరిక్షన్ బాబు





- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లెజెండరీ బ్లడ్ బ్యాంక్ వైద్యశిబిరం ఏర్పాటు..!
- ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో వర్ధంతి కార్యక్రమాలు..!

**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరి వార్త :**

శనివారం నాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జీ,రాష్ట్ర అధికార ప్రతినిధి "గూడూరి. ఎరిక్షన్ బాబు " నేతృత్వంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి గజమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనుభావుడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన కొనియాడారు. అంతేకాకుండా తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగు మాట వినబడుతున్నంతకాలం, తెలుగు పదం బతికున్నంత కాలం ఎన్టీఆర్ అనే పేరు ఎప్పటికీ సజీవంగానే నిలుస్తుందంటూ,అదే ఎన్టీఆర్ అన్న మాటకు ఉన్న పవర్.. అంటూ ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు చౌదరి, మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ ఎం సి హెచ్ మంత్రునాయక్,సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు చౌదరి,వేగినాటి శ్రీనివాసులు,కాకర్ల కోటయ్య చౌదరి,యాపర్తి వీరయ్య యాదవ్,చిట్యాల వెంగల్ రెడ్డి, శనగ నారాయణరెడ్డి,కొత్తమాసు వెంకట సుబ్రహ్మణ్యం,తోట మహేష్ నాయుడు,ఒంగోలు ఆదిరెడ్డి,గజ్జా.వెంకటేశ్వర్లు గౌడ్ , నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ , రెంటపల్లి సుబ్బారెడ్డి,వార్డు మెంబర్ చేదూరి కిషోర్ బాబు,నీటి ఆయకట్టు అధ్యక్షులు వెంకటరెడ్డి(ఎర్రబ్బాయి),భాష్యం లక్ష్మిరెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,పట్టణ కార్యదర్శి దొంత వెంకట్రావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక షురూ!

మొదటిపేజీ తరువాయి..

కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. దీనికితోడుగా మార్పులు చేర్పుల కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డుల్లో పిల్లల పేర్లు,కోడళ్ల పేర్లు చేర్చాలంటూ వేలాది మంది కలక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం సర్వే ద్వారా కొత్త కార్డులకు మోక్షం కలుగుతుందని అర్హుల జాబితాను సిద్ధం చేస్తారని భావిస్తున్నారు.

**ఇళ్ళులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు కసరత్తు పూర్తి!**

ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 26 నుంచి అమల్లోకి రానున్న ఇందిరమ్మ ఇళ్లలబ్ధిదారుల ఎంపికకు సర్వే మొదలైంది. పట్టణాల్లో రూ. రెండు లక్షలు, గ్రామాల్లో రూ 1.50 లక్షల అదాయం ఉండి ఇళ్లు లేని పేదలు, ఖాళీ స్థలం ఉండి నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన వారికి ఇళ్లను మంజూరు చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు నిధులు ఇస్తారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి జిల్లాల్లోసర్వే ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఇందిరమ్మ ఇళు



.., అత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మకమిటీలను భాగస్వామ్యం చేస్తున్నారు. ఈ క్రమంలో లబ్ధిదారుల ఎంపికలో అధికారులకు కత్తిమీద సాముగానేమారిందనిచెప్పుకుంటున్న పరిస్థితి నెలకొంది.

**ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కార్యాచరణ**

అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేసే దిశగా మార్గనిర్దేశనంచేశా-రు. సర్వేసందర్భం గా రైతు భరోసా,ఇందిరమ్మ అత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులజారీతదితర అంశాలపై మార్గదర్శకాలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అందించారు. రైతుభరోసాకు వ్యవసాయ యోగ్యమైన భూమిని మాత్రమే పరిశీలించాలని, వ్యవసాయ యోగ్యం కాని భూములను భూభారతి నుంచి తొలగించాలని సూచనలు చేశారు. ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకానికి రెవెన్యూ గ్రామంలోని గ్రామపంచాయతీల వారీగా మ్యాపింగ్ చేసి 20 రోజులు పనిచేసిన ఉపాధిహామీ కూలీల జాబితాను తీసుకోని ఆధార్ ట్యాగింగ్ ప్రకారం భూమిలేని కుటుబాలను పరిశీలించాలని సూచించారు.

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో ఉత్తర్వుల జారీకి ఆదేశాలు**

సామాజిక అర్థిక సర్వే కింద చాలా మందికి తెల్లరేషన్ కార్డులులేవని తేలిందని మండలాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు గ్రామ, మున్సిపల్, వార్డు సభల ద్వారా అర్హులజాబితానుఆమోదింప జేసి గణతంత్రదినోత్సవం సందర్భం గా ప్రొసీడింగ్‌లు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అత్యంత పేదలను మొదటి విడతలో గుర్తించాలని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో ఉత్తర్వులు జారీ చేస్తామని అధికారులకు పలు విషయాలపై మార్గనిర్దేశనం చేశారు.

# త్వరలో సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకం

మొదటిపేజీ తరువాయి..


ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని, అదనంగా మరో 1000 మంది సర్వేయర్ల అవసరం ఉందన్నారు. అందుకవసరమైన ఎంపిక ప్రక్రియకు ప్రణాళికలు రూపొందించాలని, ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులతో కూడిన జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు.



# రాముడు, కృష్ణుడు..ఏ పాత్ర అయినా గుర్తొచ్చేది 'ఎన్టీఆర్' : డాక్టర్ మన్నె రవీంద్ర

- ముఖ్యమంత్రిగా ఉంటూ ఒక్క రూపాయిని మాత్రమే నెలవారీ జీతంగా తీసుకున్న ఎన్టీఆర్
- ఎర్రగొండపాలెం ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు!

**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)- నీలగిరివార్త :**




క్రమశిక్షణే పరమావధిగా,లక్ష్యసాధనే ధ్యేయంగా,సాహసమే ఊపిరిగా నందమూరి తారకరామారావు వెండితెర జీవితం ఆసాంతం అసాధారణ విజయాలతో కొనసాగిందన్ని,1982లో రాజకీయాల్లోకి ప్రవేశించి 'ప్రజలే దేవుళ్లు..సమాజమే దేవాలయం' సిద్ధాంతంతో ప్రాంతీయ పార్టీని స్థాపించి తెలుగు జాతి ఆత్మగౌరవ పునరుద్ధరణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అంటూ,పార్టీ పెట్టిన తొమ్మిది నెలలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు కు మా-త్రమే సాధ్యపడిందంటూ తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్,రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్,పశ్చిమ ప్రాంత ప్రాణదాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ప్రథమ శ్రేణులలో ఒకరైనా డాక్టర్ మన్నె రవీంద్ర పేర్కొన్నారు. శనివారం నాడు ఎర్రగొండపా లెం నియోజకవర్గ కేంద్రంలో గల స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ మన్నె రవీంద్ర నేతృత్వంలో గజపూలమాలతో వేసి ఘనంగా నివాళులర్పిస్తూ వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా " నీలగిరివార్త " ప్రతినిధితో డాక్టర్ మన్నె రవీంద్ర మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక వ్యక్తి కాదని,ఆయన ఒక ప్రభంజనమంటూ,ఎన్టీఆర్ తెలుగు కళామతల్లి ఆశీర్వాదం పొందారని,ప్రజాసంక్షేమం అనే పదానికి ఆయన పేరు మారుపేరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మేకల బాదర-య్య యాదవ్ ,మండల పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ జిలానీ,తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి,తెదేపా నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లు, ప్రతి సవాళ్లతో వేడెక్కిన ఆదిలాబాద్ కబ్జా పాలిటిక్స్!

మొదటిపేజీ తరువాయి..

తప్పేనా? అని ప్రశ్నిం చారు. చివరకు డైట్ మైదానంలో మహాయ-జ్ఞం నిర్వహణ విషయం లోనూ విమర్శలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని పాయల్ శంకర్ దుయ్యబట్టారు. కంది శ్రీనివాస్ రెడ్డి తన ప్రజా భవన్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న నీటి పారుదలశాఖ స్థలం కబ్జా చేశారని ఎమ్మెల్యేఆరోపించారు. ప్రజా సమస్య ల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను కలుస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఓర్వలేక తనపై తప్పుడుఆరోపణలుచేస్తున్నారనిఎమ్మెల్యేదుయ్యబట్టారు అధికారంలోఉంది మీ ప్రభుత్వమేగా విచారణ జరిపించు అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కంది శ్రీనివాస్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇద్దరూ ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా రాజకీయం కాస్తా హాట్ టాపిక్‌గా మారింది. మరి నిజంగానే ఒకరిపై ఒకరు చేసిన ఆరోపణలు నిరూపిస్తారా? లేక కొద్ది రోజుల తర్వాత మర్చిపోతారా? ప్రజలకు వారిద్దరు ఫైనల్‌గా ఏం చేప్తారనేది వేచి చూడాల్సిఉంది.




# చంద్రబాబు ఏంది మీ రాజకీయ కుల లొల్లి : విశ్రాంత ఐఏఎస్ విజయ్‌కుమార్

- తెలంగాణలో మరణించిన కుటుంబానికి అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలువగా..!
- ఏడుగురు మృతులకు కారకులైన ఖద్దరు నేతకు చంద్రబాబు అండగా..!
- తొక్కిసలాట ఘటనలో టీటీడీ చైర్మన్ రాజీనామా చేయాలి : విజయ్‌కుమార్
- రాజీనామా చేయకపోతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వమే శాక్ చేయాలి..!
- లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్‌కుమార్ జి.యస్ .ఆర్ .కె.ఆర్ డిమాండ్ ..?
- క్షమాపణలు చెప్పి చేతులు కడుక్కుంటే బాధ్యత ఎలా అవుతుంది..!
- డిప్యూటీ సీఎం పవన్‌ను సూటిగా ప్రశ్నించిన విశ్రాంత ఐఏఎస్ విజయ్‌కుమార్

**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :**

తిరుపతి తొక్కిసలాట ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్ రాజీనామాతో పాటుగా చట్టపరంగా అరెస్టు చేయాలంటూ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్‌కుమార్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం నాడు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, ఈ యొక్క దుర్ఘటనకు ప్రత్యక్ష పరోక్ష కారకులైన టీటీడీ ట్రస్ట్ చైర్మన్ బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయకపోతే ప్రభుత్వమే శాక్ చేయాలని ఆయన హెచ్చరించారు. తిరుపతి తొక్కిసలాట జరిగి వారం రోజులు గడిచినా ప్రభుత్వం ఇంతవరకు బాధ్యుల పై చర్యలు తీసుకోకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ ఘటనలో డిప్యూటీ సీఎం అనుసరించిన



వైఖరిని విజయ్‌కుమార్ తూర్పారబట్టారు.

**ఈలాంటి ఘటన టీటీడీ చరిత్రలో లేదు :**

ఈ నెల 8వ తేదీ తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రం వద్ద భక్తుల మధ్య జరిగిన తోపులాటలో ఆరుగురు మృతి చెందారు. 50 మందికి పైగా భక్తులు గాయపడ్డారు. ఇంతదారుణమైన సంఘటన టీటీడీ చరిత్రలో ఎప్పుడు లేదని శ్రీ విజయ్‌కుమార్ అన్నారు. ఇందుకు టీటీడీ చైర్మన్, సభ్యులు రాజీనామా చేయాలి. కానీ ఇంతవరకు ఎవరిపై చర్యలు లేవు. నైతికంగా వారంతా రాజీనామా చేయాలి లేదంటే ప్రభుత్వమే శాక్ చేయాలి.

**క్షమించండి అంటే సరిపోతుందా..? హీరో అల్లు అర్జున్ విషయంలో ఏం జరిగిందో గుర్తు చేసుకోండి..!**

ఇలాంటి సంఘటనలు దేశంలో జరిగినప్పుడు సంబంధిత మంత్రులు రాజీనామా చేశారు. 1956లో రూత్‌పూడీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరిగితే ఢిల్లీలో ఉన్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి లాల్‌బహుదూర్ రాజీనామా చేసి ఒక గోల్డెన్ స్టాండెట్స్‌ను పెట్టారు. అలాగే 1999లో రైలు ప్రమాదం జరిగితే నితీష్‌కుమార్, 2017లో సురేష్ ప్రభు నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేశారు. మన రాష్ట్రంలో వంగవీటి మోహనరంగా హత్య జరిగిన సమ-యంలో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండేది. అప్పటి హోం మంత్రి కోడెల శివప్రసాద్ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసిన సందర్భం చూశాం. ఇలాంటి చరిత్ర, సంస్కృతి కలిగిన ఈ దేశంలో కేవలం క్షమించండి అంటే అది బాధ్యత తీసుకున్నట్లు అవుతుందా..?అని పవన్ కళ్యాణ్‌ను విజయ్‌కుమార్ సూటిగా ప్రశ్నించారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ**

తొక్కిసలాట ఘటన పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మిడిమిడిగా వచ్చి క్షమాపణ చెప్పి..తాను చెప్పాను మీరు క్షమాపణ చెప్పండి అంటే సరిపోతుందా..?క్షమాపణలు చెప్పడం చేతులు కడుక్కోవడం అవుతుంది తప్ప బాధ్యత తీసుకోవడం ఎలా అవుతుందని విజయ్‌కుమార్ నిలదీశా-రు..? బాధ్యులపై చర్యలు తీసుకుంటే అది బాధ్యత అవుతుంది..?తిరుమలలో ఇది వరకు ఉన్న నిబంధనల ప్రకారం టోకెన్లతో సంబంధం లేకుండా భక్తులకు దర్శనం కల్పించేవారు. స్థానికులకు వారి ఐడెంటీటిని బట్టి కార్డులు ఇచ్చి దర్శనానికి పంపించేవారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టీటీడీ బోర్డును మార్చి..నో ఎంట్రీ అన్న కొత్త విధానం తెచ్చి అందర్ని కూడా తిరుపతిలోనే జమ చేసి వారిని 12 గంటల పాటు వేచి ఉండేలా చేసి అలిసిపోయేలా చేశారు. అంటే ఆనవాయి తీని మార్చి కొత్త విధానం తెచ్చింది టీటీడీ బోర్డునే. మా-ర్పులు చేసినప్పుడు అందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కూడా ఆ బోర్డుకే ఉంటుంది. స్థానికులు కానివారిని కూడా తిరుపతికి పిలిపించి వారికి టోకెన్లు ఇచ్చే కొత్త విధానం తెచ్చారు. ఆన్‌లైన్‌లో టోకెన్ తీసుకుంటే కంపర్టబుల్‌గా వెళ్లవచ్చు.

**చంద్రబాబు విధానాల వల్లే కదా తప్పు జరిగింది : విశ్రాంత ఐఏఎస్**

చంద్రబాబు కూటమి ప్రభుత్వం విధానాలు మార్చినప్పుడు బాధ్యత కూడా తీసుకోవాలని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. టీటీడీ బోర్డు విధానాల వల్లే కదా తప్పు జరిగింది. అలాంటప్పుడు బాధ్యులపైనే చర్యలు తీసుకోవాలి. క్షమాపణ చెప్పి చేతులు కడుకుంటామంటే బాధ్యత ఎలా అవుతుంది. పవన్ కళ్యాణ్ అక్కడ జరుగుతున్న పరిస్థితిని పూర్తిగా మార్చి తనకు అనుకూలంగా మలుచుకునేందుకు, తన ఇమేజ్ పెంచుకునేందుకు ప్రజల్లో నేను ప్రశ్నించానని సినిమా డైలాగులు చెబితే అది ఎలా బాధ్యత అవుతుంది. ఆయన ఆలోచన నిజమైతే కనీసం జనసేన తరపున నియమిత-ులైన టీటీడీ సభ్యులతో రాజీనామా చేయించి, మిగతా సభ్యులపై నైతికంగా ఒత్తిడి చేస్తే అది కదా బాధ్యత తీసుకోవడం అవుతుంది. అధికారం లేని అంశాలపై పవన్ పబ్లిక్‌గా మాట్లాడుతున్నారు. ఉదాహరణకు పోర్టుపోలియోలు ఇచ్చే అధికారం ముఖ్యమంత్రికే ఉంటుంది. హోం మంత్రి పదవి నేను తీసుకుంటే పరిస్థితి మరోలా ఉంటుందని సాటి మంత్రి పై పబ్లిక్ మీటింగ్‌లో పవన్ కామెంట్ చేశారు. తొక్కిసలాట ఘటనలో నేను రాజీనామా చేస్తున్నాను, మా సభ్యులు రాజీనామా చేస్తున్నారు..మీరు చేయండి అని పవన్ ఎందుకు మాట్లాడలేకపోతున్నారని విజయ్‌కుమార్ సూటిగా ప్రశ్నించారు. ఈ ఘటనలో బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 19-1-2025

03



## ఘనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 18.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, శ్రీశైలం రోడ్ లోని డివైడర్ పైన వెలసిన ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి, పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ.మల్లికార్జునరెడ్డి. ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి శనివారం నివాళులర్పించారు. అనంతరము పెద దోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బెడ్. పంపిం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, టి.ఎన్. యు. సి. ప్రధాన కార్యదర్శి బట్టు .సుధాకర్, వల్లభనేని. కాశయ్య, ( లాయర్), ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. బాబు, ఈదర. మల్లయ్య, దొడ్డ. శేషాద్రి, రఫీ, జనసేన పార్టీ మండల కన్వీనర్ కేతి. ఎస్సీ నాయకులు కటికల. దానం, చంటి, మురళీకృష్ణ, షేక్. వలి, కడిమెట్ల. శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పెట్రోల్ పంప్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి







పెద్ద దోర్నాల నీలగిరి వార్త . జనవరి 18.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డాక్టర్, మన్నెం రవీంద్ర, పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ అంబటి.వీరారెడ్డి, ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నంద మూరి తారక రామారావు 29వ వర్ధంతి శనివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరము సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ లు, పంపించేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, మన్నెం రవీంద్ర, అంబటి. వీరారెడ్డి, జెడి. లక్ష్మయ్య, సుధీర్, జాకీర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ఆటోలో ఎక్కించుకొని వెళుతున్న ఆటోలను పోలీస్ స్టేషన్‌కు తరలింపు

### పత్రాలు పరిశీలిస్తున్న ఎస్ఐ. వి. మహేష్

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 18.



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పరిధిలో వ్యవసాయ కూలీలను అప్పి ఆటోలో ఎనుక వైపు సీట్లు తీసివేసి సుమారు 17 నుంచి 19 మంది వరకు ఇటువైపు అటువైపు ఖాళీ లేకుండా నిలబడి వెళుతున్న ఆటోలను, పెద్ద దోర్నాల ఎస్సై. వి.మహేష్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆటో డ్రైవర్లను పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకుంటే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని తీవ్రంగా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ప్రతిరోజు వాహనదా రులకు అవగాహన కల్పించినప్పటికీ, ఆటో లలో పరిమితికి మించి ఎక్కించటము సరైన పద్ధతి కాదని తీవ్రంగా మందలించారు. ఆటోలో5 మందికి మించి ఎక్క రాదని, నిబంధనలు ఉల్లగించిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ ఐ. వి. మహేష్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ప్రతిరూపం ఎన్టీఆర్

### ఎమ్మెల్యే వేగేషన నరేంద్ర వర్మ

బాపట్ల నీలగిరి వార్త జనవరి 18 :



తెలుగు ప్రజల ప్రతిరూపం నందమూరి తారక రామారావు అని బాపట్ల శాసనసభ్యులు వేగేషన నరేంద్ర వర్మ అన్నారు.తెలు గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నం దమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా శని వారం బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు నందు ఉన్న నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్ టీ ఆర్ విగ్రహానికి శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఎన్ టీ ఆర్ అనేది ఒక పేరు కాదు అదొక ప్రభంజనం,సంచలనం,తెలుగు ప్రజల ప్రతిరూపం అన్నారు. ఎన్ టీ ఆర్ వెండితెరపై రారాజుగా వెలుగొందరని, రాజకీయాల్లో మహా నాయకుడుగా రాణించారాని కొనియా డారు. తెలుగు జాతి ఆత్మ గౌరవం,సామాజిక న్యాయం,ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైం దన్నారు."సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు " అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మాన వతవాది అని, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీ యుడు ఎన్ టీ ఆర్ అని అన్నారు.ఎన్ టీ ఆర్ ఆశయ సాధన లో అనుక్షణం పని చేస్తామన్నారు.అనంతరం బాపట్ల ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, టీ డీ పీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ,టీ డీ పీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మానం విజేత,బాపట్ల పార్లమెంట్ మహిళా కార్యదర్శి పల్లం సరోజినీ, తోట నారాయణ, అల్లం గోపి, షేక్. నజ్మా, కూచిపూడి ఝాన్సీరాణి, దగ్గుమల్లి రాణి, వేమవరపు సుజాత, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 18.




ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి. తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో, తిరుమల్ రెడ్డి. చిన్న. వెంకటరెడ్డి, ( డీలర్), తెలుగుదేశం పార్టీ నాయకుల సౌజన్యముతో రామయపాలెం గ్రామంలో మార్కాపురం డాక్టర్. ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం జరిగింది. ఈ కంటి వైద్య శిబిరానికి 30 మంది పాల్గొన్నారు. ఏసుబాబు, కోఆర్డినేటర్ చల్లగాలి. ప్రేమ కుమార్, సంద్రపాటి,నాగరాజు, లు 30 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరుల 12 మందికి కంటి ఆపరేషన్ కు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి. చిన్న. వెం కటరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి. స్వర్గీయ నందమూరి. తారక రామారావు 29వ జయంతిని ఘనంగా జరుపుకున్నామన్నారు. ఎన్టీఆర్ చేసిన సేవలను గురించి ప్రజలందరికి వివరించారు. కిలో బియ్యం 2 రూపాయలకు ఇచ్చిన మహనీయుడని అన్నారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు, వ్యవసాయ భూమిని, రెవిన్యూ మండలాలను ఏర్పాటు చేసిన మహానుభావుడు నందమూరి. తారక రామారావు అన్నారు. కార్యక్రమంలో ల్. వి.ప్రసాద్ ఆస్పత్రి కోఆర్డినేటర్ చల్లగాలి. ప్రేమ సాగర్, ఏసుబాబు, సంద్రపాటి.నాగరాజు, తిరుమల్ రెడ్డి. చిన్న. వెంకటరెడ్డి, ఎన్టీఆర్ యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు

### 72వ ఆరాధన ఉత్సవములను రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నాద బ్రహ్మ లయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి 72వ ఆరాధన ఉత్సవములను రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ప్రభుత్వ విప్ మాట్లా డుతూ వేములవాడను కలల నిలయంగా తీర్చిదిద్దుతాం రాజన్న ఆలయంలో జరుగుతున్న సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలకు చరిత్ర ఉన్నది గత ఏడు దశాబ్దాలుగా ప్రతి ఏటా ఆరాధన ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించ బడుతున్నాయి.దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న ఆలయం లో 72 సంవత్సరాలుగా నిర్విరంగా కొనసాగడం అభినం దనీయం పెద్దలు సాంబయ్య ప్రారంభించిన ఈ ఉత్సవాలు నేటికీ నిర్విరామంగా కొనసాగుతున్నాయి రామభక్తి పరవశంతో వేలాది మహత్తరమైన కీర్తన రచించారు త్యాగరాజు 800 కీర్తనలు 24000 రచనలు రచించారు జగదానంద కారక అనే కీర్తన ద్వారా శ్రీరాముని కున్న 108 పేర్లను ప్రస్తావిస్తూ ప్రఖ్యాత భక్తి విజయం నౌక చరితం అనే నాట్య రూపకాలను రచించాడు త్యాగరాజ ఉత్సవాలు కళలను కాపాడుతూ భక్తి భావం పెంపొందించడానికి ఎంతో కృషి కీర్తనల ద్వారా ఒక ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది రాజన్న ఆలయాల్లో కళలను కాపాడే విధంగా సాంస్కృతిక కళాశాల నడపడం జరుగుతుంది దానిని అప్ గ్రెడ్ చేసే దిశగా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రుల సహకారాలతో రాజన్న ఆలయంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి రాజన్న భక్తులకు మెరుగైన వసతలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం రాబోవు రోజుల్లో వచ్చే భక్తులకు దృష్టిలో పెట్టుకొని మరో 100 సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నాం రాజన్న ఆలయ అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉంది పొన్నం ప్రభాకర్ నా కోరిక రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం 35 కోట్లతో అన్నదాన సత్రం ఏర్పాటు ప్రతీ రోజూ 10 వేల మంది భక్తులు భోజనం చేసేలా అన్నదాన సత్రం నిది 100 కోట్లకు పెంచేదుకు కృషి మొన్న పొన్నం ప్రభాకర్ 45 లక్షలు నేను 10 లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది ప్రాచీన కళలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు వైస్ చైర్మన్ బింగి మహేష్ ఆలయ ఈవో వినోద్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ రాకేష్ కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్ ఆలయ అధికారులు పూజారులు త్యాగరాజ కమిటీ కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రశాంతంగా జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 18.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ విద్యాలయ %శీ% ప్రవేశ పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భం గా పరీక్షల నిర్వహణ చీఫ్ ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడు తూ ఈ ప్రవేశ పరీక్షలకు మొత్తం విద్యార్థిని విద్యార్థులు 312 మంది హాజరు కావాల్సి ఉం డగా, 179 మంది విద్యార్థిని విద్యార్థులు మాత్రమే హాజరయ్యారుఅన్నారు. 133 మంది విద్యార్థి నీ,విద్యార్థులు హాజరు కాలేదని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో జవహర్ నవోదయ విద్యాలయం సిబ్బంది భారతి, అబ్జర్వ ర్ గా వ్యవహరించగా, మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్, జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షల తీరును పర్యవేక్షించారు.

## రావి క్రింది సుబ్బరత్నమును పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డాక్టర్ మన్యం రవీంద్ర



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 18.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు, భారత్ గ్యాస్, భారత్ పెట్రోల్ బంకు యజమాని రావి క్రింది. సుబ్బరత్నము,ఇంటికి వెళ్లి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, డాక్టర్,మన్నెం.రవీంద్ర సుబ్బ రత్నంను శనివారము పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ అంబటి. వీరారెడ్డి, జెడి. లక్ష్మయ్య, సుధీర్, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాలరాజు సమాజ సేవను గుర్తించి ఎన్టీఆర్ జాతీయ నంది అవార్డుకు ఎంపిక

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి



ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, బోధనపు నటరాజ్ గారికి సుభాష్ చంద్రబోస్ అవార్డు, అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ నిర్వహించు 5వ వార్షికోత్సవ మరియు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా డాక్టర్, బాలరాజు సమాజ సేవ ను గుర్తించి ఎన్టీఆర్ జాతీయ నంది అవార్డును 20-1-2025 తేదీన సోమవారం రవీంద్ర భారతి, హైదరాబాద్ నందు ప్రధానం చేయనున్నారని తెలుపుటకు సంస్థ అధినేత డాక్టర్, ఎం. సరోజనమ్మ హర్షం వ్యక్తం చేశారు. అని డాక్టర్, బాలరాజు శనివారం సాయంత్రము ఒక ప్రకటనలో తెలిపారు.

## టీచర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన తపస్ - కామారెడ్డి జిల్లా శాఖ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి టిపియూ ఎస్ బలపరిచిన అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కామారెడ్డి జిల్లా శాఖ మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్ నగర్‌లో తపస్ రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, తపస్ సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి తపస్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్య లపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పుడు తపస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమావేశం లో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, ఏబీఆర్ఎస్ఎం ప్రతి నిధులు లక్ష్మణ్ జీ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, అథితులు గా పాల్గొని మా ట్లాడారు.. తపస్ కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బునేకర్ సంతోష్ , రాష్ట్ర బాధ్యులు రవీంద్రనాథ్ ఆర్య , మ్యాకరామచంద్రం ,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కాముని వనిత



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవసారి నియమితులైన కాముని వనిత ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి రూరల్ మండల అధ్యక్షురాలు సోయినేని లహరి తంగళ్లపెల్లి మండల అధ్యక్షురాలు ధర్మారెడ్డి హరిక కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్









కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ 26 చెక్కులను దాదాపు ఒక కోటి 60 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 26 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు.అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు.పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు.ఎల్ఓసి సరైన సమయంలో అందక ఎంతోమంది సరైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారు.సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి 10 లక్షల వరకు నిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తామన్నారు.జనవరి 26 తర్వాత ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం.రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా త్వరలో అందిస్తున్నాం.మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు.


# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

### ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తాం

### నూతన రేషన్ కార్డులు మంజూరు

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ భూమి పూజ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ పట్టణ మండల ఆఫీస్ లో మోడల్ హౌస్ అర్హులందరికీ ఇందిరమ్మ అమృత ఇండ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై భూమి పూజ చేశారు కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు మండల ప్రజా పరిషత్ అధికారులు వివిధ శాఖల అధికారులు కౌన్సిలర్లు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

### పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని గెస్ట్ హౌస్ లో ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎస్ జేయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గున్నాల నరేష్ ఉపాధ్యక్షులు దూస రాజేందర్ కోడం కనకయ్య ముఖ్య సలహాదారు రైకనపాట శ్రీనివాస్ కొలగాని చందు ఏనుగుల శ్రీనివాస్ చిలుక దేవదాసు కోడం సంతోష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మనకుటుంబ సభ్యులను మనం రక్షించగలం

### రాజన్నసిరిసిల్ల జిల్లా రవాణాశాఖ మోటారు వాహన తనిఖీ అధికారి వంశీదర్







నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామము జిల్లాపరషత్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి ముఖ్య విషయాలు విద్యార్థులకు తెలిపారు మీరంతా మీ మీ కుటుంబ ముతో బంధువులతో మిత్రులతో ప్రయాణము చేస్తారు కాబట్టి దయచేసి మీరు ప్రయాణము చేసేటప్పుడు మీ ప్రయాణము సుఖప్రదము గా సంతోషంగా జరగాలి కాబట్టి మీ పాఠశాలకు వచ్చిరోడ్డు భద్రత అవగాహనా గురించి ఈ కార్యక్రమము చేపట్టడం జరుగుతుందన్నారు.అధిక వేగము ప్రమాదాలకు ముఖ్య కారణము అతివేగము మీ నాన్నలకు అన్నలకు బందువులకు అతివేగము వద్దు అని తెలియ చేయండి రేపటి రోజు మీరు పెద్దవారైనక కూడా ఈ విషయము మరువద్దు.మత్తు పదార్థాలను తీసుకోని వాహనాలు నడప కూడదు డ్రైవింగ్ చేసేప్పుడు మన ధ్యాస రోడ్డుమిదే ఉండాలి మన గమ్యాస్థానం చేరేవరకు దృషి మరలచ్చ కూడదు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపరాదు పని వోత్తిడి లో డ్రైవింగ్ చేయరాదు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి ఓవర్ టేక్ చేసే సమయములో ఓపిక శ్రద్ధ చాల అవసరము సరిగా ఓవర్ టేక్ చేయక పోవడము రోడ్డు వంపుల వద్ద మీకు రోడ్డు కొంత దూరం వరకు కనిపించదు మనకు రోడ్డు సరిగా కనపదనప్పుడు ఓవర్ టేక్ చేయరాదు రోడ్డు పైన ఒకే లైన్ లో ప్రయానించాలి మీ ఎదుటివారు తప్పు చేసినప్పుడు మీ తప్పును గమనించి వారు చేసిన తప్పుతో ప్రమాదము జరగకుండాప్రయత్నించండి కార్లలో ప్రయాణము చేసేప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. బస్సు లో ప్రయాణం చేసి దిగిన వెంటనే మన నడక ప్రారంభించకూడదు బస్సు వెళ్లిన తరువాత రోడ్డుకి ఇరువైపుల వాహనాలను గమనించి రోడ్డు దాటలని తెలిపారు ఈ కార్యక్రమములో పాఠశాల వందమంది విద్యార్థులు రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణాశాఖ మోటారు వాహనముల తనిఖీ అధికారి జి వంశీదర్ సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి ప్రత్వీరాజ్ వర్మ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గోన్నారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి

### ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

### సీనియర్ టిడిపి నాయకులు మాణిక్య రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసిందని ఎన్టీఆర్ ప్రజలకు ఎంతో సేవ చేశారని వారి తర్వాత చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చేశారని ఈ మధ్యలో చంద్రబాబునాయుడు ని కలిశానని అతి త్వరలో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పుంజుకుంటుందని ప్రతి ముఖ్య పట్టణాల్లో మండలాలలో తెలుగుదేశానికి పూర్వ వైభవాన్ని తేవడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని మీడియాతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు. సీనియర్ నాయకులు దొడ్ల మల్లేష్ కాసిం వలి మహ్మద్ జూనియర్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మణికంఠ గోవిందరాజు సాకలి రాజయ్య దేమే కమ్మరి రాజు పాల్గొన్నారు.

# డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరును విజయవంతం చేయాలి



### జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంథని సామెల్ మాదిగ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహా సమావేశాలలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు మందకృష్ణ మాదిగ రానున్నారని దానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒక భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈపాటికి మండలాలలో నియోజకవర్గాలలో సన్నాహా కార్యక్రమాలు నిర్వహించామని ఇంకా పూర్తి కమిటీలను ఏర్పాటు చేసి ఫిబ్రవరి 7న పూర్తిగా కమిటీలు ఏర్పాటుచేసి హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చోరువ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డాడు మనమందరం 30 రోజుల కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్టు వెంకట్ రాములు మహిళా అధ్యక్షురాలు లక్ష్మి సీనియర్ నాయకులు కుంటోళ్ల యాదయ్య, గోరుగల్లు బాలరాజు, కొత్తల్ల యాదగిరి, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు బాలరాజు, గడ్డం సంపత్,సాయిలు,రమేష్ పురుషోత్తం రాజనర్సయ్య బట్టు నరేష్, దాకయ్య గణేష్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురిపై కేసు నమోదు :ఎస్సై బొజ్జ మహేష్ కుమార్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎర్రమన్ను కుచ్చ కు చెందిన భాజా దాదాయ్యకు మరియు అతని ఇంటి పక్కనే టేకు కాశిరాంకు చిన్న చిన్న విషయాలకు గొడవలు జరుగుతున్నవి ఈనెల 17వ తారీఖు నాడు భాజ దాదయ్య తమ్ముని కొడుకైన రమేష్ వారి గల్లీకి నీళ్లు రావడంలేదని గల్లీ నందు వేయించిన బోరు వద్దకు వెల్లి చూస్తుండగా కాశీరాం భార్య అయిన పోషవ్వ, రమేష్ ను ఇష్టం వచ్చినట్టు తిట్టడంతో ఎందుకు తిడుతున్నారని దాదయ్య దాదయ్య తమ్ముని భార్య అయిన నాగమణి మరియు శాంత ముగ్గురు పోచవ్వను అడుగుతుండగా కాశీరాం మరియు అతని భార్య పోషవ్వ అతని ఇద్దరు కొడుకులు రమేష్ మరియు రాములు అతని కోడలైన అనిత, కూతురు సంధ్య ఆరుగురు కలిసి ముగ్గురిని కట్టెలతో ఇష్టం వచ్చినట్టు కొట్టి తిట్టినారని దాదయ్య తమ్ముడైన భాజా కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి జైలు శిక్షతోపాటు జరిమానా విధింపు




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ పట్టణ పరిధిలో మద్యం త్రాగి వాహనం నడిపిన 75 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ జరిపి కోర్టులో హాజరు పరచగా వేములవాడ కోర్ట్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ నలుగురి వ్యక్తులకు 2 రోజుల జైలు శిక్ష మరియు 2500 రూపాయల జరిమానా ఐదుగురు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష మరియు 2500 రూపాయలు జరిమానా ఏడుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష మరియు 2500 రూపాయలు జరిమానా 41 మంది వ్యక్తులకు 1500 రూపాయలు జరిమానా 12 మందికి 2500 రూపాయల జరిమానా ఆరుగురికి 2500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# ఎమ్మెల్యే ఆదేశానుసారం పల్లెనిద్ర నిర్వహించిన నాగిరెడ్డిపేట్ మండల ఉపాధ్యక్షులు: లక్ష్మణరావు ఠాకూర్ కాంగ్రెస్ నాయకులు



నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం నియోజకవర్గ మొత్తంలో నిర్వహిస్తున్నటువంటి పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా.నాగరెడ్డిపేట మండలం నాగిరెడ్డిపేట గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారెడ్డిపేట మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి ,కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, ఫారుక్ సాబ్, నాగిరెడ్డిపేట్ మండలం వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఠాగూర్, మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఇమామ్ ఏ ఎం సి డైరెక్టర్ నాగేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మొన్న వెంకట్ సాయి, గౌడ్ నర్సింలు ,మల్లేశం శ్రీనివాస్ గౌడ్ యాదగిరి కుమ్మరి విట్టల్ గులాబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కామారెడ్డి సాధారణ సమావేశం

### కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి కార్యాలయంలో ఈరోజు సాధారణ సమావేశం జరుపనైనది. ఇట్టి సమావేశంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి నూతనంగా పాలకవర్గం ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలియపర్చుతో మార్కెట్ యార్డ్ యందు పలు అభివృద్ధి పనులు చేపట్టుట కొరకు తగు ప్రతిపాదనలను ప్రభుత్వమునకు పంపుటకు మరియు మార్కెట్ కమిటీకి తగు ఆదాయమును సమకూర్చుటకు తగు చర్యలు తీసుకునుటకు పాలకవర్గం చర్చించనైనది, ఈ కార్యక్రమంలో చైర్పర్సన్, శ్రీమతి ధర్మగోని లక్ష్మి, వైస్ చైర్పర్సన్ మీనుకురి బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి గడ్డం ఇందుప్రియ మున్సిపల్ చైర్ పర్సన్ కామారెడ్డి, మరియు గౌరవ సభ్యులు, కార్యదర్శి నర్సింలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో స్థానిక ఎన్నికలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల తేదీ 10-02-2025
24 -02 -2025మొదటి విడత ఎన్నికలు
03-03-2025 రెండవ విడత ఎన్నికలు
10-03-2025 మూడో విడత ఎన్నికలు
21-03 -2025 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

## స్వచ్ఛందంగా 24 బ్లాక్‌లకు డస్ట్ బిన్‌లు పంపిణీ చేసినటువంటి అన్నారం పెంటయ్య




హైమద్ కూడా నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

అమ్మది గూడా ఫేస్ వన్ 23 బ్లాకులో స్వచ్ఛందంగా 24 బ్లాక్ లకు డస్ట్ బిన్ లు పంపిణీ చేసినటువంటి 23 బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారంపెంటయ్య.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ శ్రీనివాస్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రభు మరియు ఫేస్ వన్ కమిటీ సభ్యులు, ఫేస్ వన్ జనరల్ సెక్రెటరీ షేక్ భాయ్, ఫేస్ వన్ జాయింట్ సెక్రెటరీ రవి, పేస్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ వద్ల ఏగొండ చారి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. 23 బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారం పెంటయ్య మాట్లాడుతూ మనం ఎలాగైతే శుభ్రంగా ఉంటామో అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా పరిశుభ్రంగా ఉండాలని పరిసరాలు ఎప్పుడైతే శుభ్రంగా ఉంటాయో అప్పుడు ఎలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చు అప్పుడు మనం అనారోగ్య బారిన పడకుండా ఉంటామని. నా వంతు కృషిగా నాకు వచ్చిన ఆలోచనను పదిమందితో పంచుకోవాలని ప్రతి బ్లాకు పరిశుభ్రంగా ఉండాలని డస్ట్‌బినులు పంపిణీచేశానని చెప్పుకొచ్చారు.

## న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.కిరణ్ కుమార్ చర్లపల్లి సెంట్రల్ జైలును సందర్శించారు



చర్లపల్లి నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ గౌరవ సభ్య కార్యదర్శి మరియు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.కిరణ్ కుమార్ చర్లపల్లి సెంట్రల్ జైలును సందర్శించారు. పర్యటనలో భాగంగా జైలులోని హాస్పిటల్ బ్లాక్, జనరల్ కిచెన్, ఫ్యాక్టరీ యూనిట్లు, నర్సరీ తదితర ప్రాంతాలను సందర్శించారు. ప్రాంగణం నిర్వహణ, తెలంగాణ జైళ్ల సంస్కరణ కార్యక్రమాలను వారు అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న జి. రామచంద్రం, జైళ్ల సూపరింటెండెంట్, , దొరస్వామి డి.కాళిదాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్సు, %ఎ%. శశికాంత్, జైళ్ల డిప్యూటీ సూపరింటెండెంట్, జి. రత్నం, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్, ఇతర ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు,

## సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించి వివరాలు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించి వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని భూములను కలెక్టర్ పరిశీలించారు. క్యాసంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 330, 331, 332, 333 లలో గల 58 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో 30 ఎకరాల భూమిని లే ఔట్ చేసి ఉందని, మిగతా 28 ఎకరాలు పంట సాగులో ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ జనార్ధన్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు కలిసి పోరాడుదాం

### పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్

నీలగిరి వార్త:

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. త్వరలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజున చిగురు మామిడి మండల కేంద్రంలో మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గున్నాల నరేష్ ఉపాధ్యక్షులు దూస రాజేందర్ కోడం కనకయ్య రైకనపాట శ్రీనివాస్ కొలగాని చందు ఏనుగుల శ్రీనివాస్ చిలుక దేవదాస్ కోడం సంతోష్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్ ప్రధాన కార్యదర్శి కుమార్ ఉపాధ్యక్షులు కందికొండ గంగ రాజు ఈద శ్రీనాథ్ యూనియన్ సభ్యులు శ్రీహరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ అక్రమ నిర్మాణాలపై జోనల్ కమీషనర్ చర్యలు తీసుకోరా ?

### అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అదికారులేఅక్రమ నిర్మాణాదారులకు అండదండలు అంతా చైన్మేన్, టౌన్ ప్లానింగ్ అది కారులే వీరికి వంత పాడుతున్నారాని స్థానికుల ఆరోపణ




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి లోని కొండాపూర్, శ్రీరాం నగర్ కాలనీ, బ్లాక్ ఏ,బి, సి ఏరియాల్లో పర్మిషన్ లేకుండా 5.6 అక్రమ నిర్మాణాలు వెలుస్తుంటే అరికట్టాల్సిన అదికారులే అక్రమ నిర్మాణాదారులకు అండదండలు అందిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక వైపు అక్రమ నిర్మాణాదారులపై హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఉరుకులు పరుగులు పెడుతుంటే ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరేనట్లు వ్యవరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీరి అండ చూసుకొని బిల్డర్లు బిల్డింగ్ ముందు భాగం మొత్తం పేయింటింగ్ వేసుకొని లోపలి పనులు చక్క చెట్టుకుంటున్నారని ముందుగా పేయింటింగ్ వేస్తే ఎవరు ప్రశ్నించరని ఈ సలహాలు టౌన్ ప్లానింగ్ అధికారులే ఇస్తునారని బోగట్టా ముఖ్యంగా ఈ సర్కిల్ లో ఎక్కువగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరు పట్టించు కోవటం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులతో ఒప్పందం కుదుర్చుకొని అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులు ఎవరైనా ప్రశ్నిస్తే మున్సిపల్ అధికారులే ఏమి అంటే లేరు. మీరెంత అని అంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై పలు పత్రిక లలో వచ్చిన కథనాలకు స్పందించడం లేదని, ఇప్పటికైనా జోనల్ కమీషనర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్)ను సందర్శించిన హిమాచల్ ప్రదేశ్ మంత్రి రాజేష్ ధర్మాణి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



జనవరి 18, 2025: హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం యొక్క పట్టణ గ్రామీణ ప్రణాళిక, గృహ నిర్మాణం, సాంకేతిక విద్య, వృత్తి పారిశ్రామిక శిక్షణ శాఖ మంత్రి రాజేష్ ధర్మాణి తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పర్యటనలో భాగంగా జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) ను సందర్శించారు.రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు గారు మంత్రి బృందానికి సాదర స్వాగతం పలికారు. రిజిస్ట్రార్ విశ్వవిద్యాలయం యొక్క దిశ, లక్ష్యాలు, సాధనలపై వివరణాత్మక పవర్ పాయింట్ ప్రదర్శన ఇచ్చారు. వైస్-చాన్సలర్ ఇన్‌చార్జ్ డా. వి. బాలకిష్టా రెడ్డి వివిధ విభాగాల అధిపతులను పరిచయం చేసి, వారు విశ్వవిద్యాలయం అభివృద్ధికి అందిస్తున్న కీలక పాత్రల గురించి మంత్రి బృందానికి వివరించారు.ఈ పర్యటనలో ముఖ్యంగా పరీక్షల శాఖ, జే-హబ్, ఇన్‌క్యుబేషన్ సెంటర్, మరియు ఇతర ముఖ్యమైన విభాగాల్లో విశ్వవిద్యాలయం చేపడుతున్న పురోగతిపై దృష్టి సారించారు.పరీక్షా విధానాల్లో మార్పులు, ఆటోమేటెడ్ ప్రశ్నపత్రాల తయారీ, ఆధునిక మూల్యాంకన విధానాలు, రికార్డుల డిజిటలైజేషన్, పరీక్షల భద్రత వంటి అంశాలపై చర్చలు జరిగాయి. పరీక్షల ముందస్తు మరియు అనంతర కార్యకలాపాల్లో విశ్వవిద్యాలయం చూపిస్తున్న నూతనతను మంత్రి బృందం ప్రశంసించింది.జే-హబ్ ఇన్‌క్యుబేషన్ సెంటర్‌లో విద్యార్థులు, అధ్యాపకుల మధ్య నూతన ఆవిష్కరణలు, పారిశ్రామికత, మరియు సహకారంపై చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి బృందం సమీక్షించింది. స్టార్టప్‌లకు మద్దతు మరియు నూతన ప్రాజెక్టుల ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ సందర్భన జేఎన్టీయూహెచ్‌కు విద్యా మరియు సాంకేతిక పురోగతులను ఆవిష్కరించే అద్భుతమైన వేదికగా నిలిచింది. తెలంగాణలో అగ్రగామి విద్యా సంస్థగా విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను మరింత బలపరిచింది.

## అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుంది

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఇప్పుడు గ్రామాలలో, పట్టణాల్లో జరుగుతున్న రేషన్ కార్డు పరిశీలనలో ఎవరి పేరైనా, లేనట్లయితే వారు ఎటువంటి అనుమానం అవసరం లేదని, రేషన్ కార్డు లేనివారు తేది 21 నుండి 24 వరకు జరుగబోయే గ్రామ, వార్డు సభల్లో ఆధార్ కార్డు జీరాక్స్, ఫోటోలు ఇతర వివరములతో అందజేయవచ్చని, అంతేగాక మండల పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయంలో ప్రజాసేవ కేంద్రాలలో కూడా అందజేయవచ్చని తెలిపారు.
రేషన్ కార్డులో వారి వారి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను , పెట్టుకో బోయే దరఖాస్తులను కూడా విచారించి తగుచర్య తీసుకో వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందజేయడం అనేది నిరంతర ప్రక్రియ అని, ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా గ్రామాల్లో, వార్డుల్లో జరుగుతున్న సర్వేలో పేరు నమోదు లేని వారు కూడా ఈ నెల 21 నుండి 24 వరకు మీ మీ గ్రామాలు, వార్డుల్లో జరుగబోయే గ్రామ, వార్డు అందజేయవచ్చునీ, అంతేగాక ప్రజా పాలన సేవా కేంద్రాల్లో తమ దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు.

## కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



ఏఐటీయూసీ అనుబంధ సంఘ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం కామారెడ్డి జిల్లా పరిపాలన అధికారి. సహిద్ అహ్మద్ మసూర్ కి బాన్సువాడ ఎల్లారెడ్డి జిల్లాలో నటువంటి మండల ఆస్పత్రులు రెండు నెలలు వేతనాలు ఎల్లారెడ్డి బాన్సువాడ నాలుగు నెలలు వేతనాలు ఇవ్వాలని జిల్లా అధికారికి ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా బాన్స్వాడ ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రాల్లో నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనేక రకాల సంబంధించిన పనులు నిర్వహిస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు పనిభారంతో పాటు అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుంది. అదేవిధంగా కార్మికులకు నాలుగు నెలల వేతనం లేక ఇల్లు కిరాయి నిత్యవసర సరుకులు స్కూల్ ఫీజులు ఆరోగ్య పరిస్థితి అనేక రకాలైనటువంటి పొదుపు సంఘాలు గ్రూపులు లాంటివి డబ్బులు తీసుకుని కార్మికులు అనేక ఇబ్బందులకు పాల్పడుతున్నారు. వేతనాలు ఇవ్వమని స్థానిక డాక్టర్లను అడుగుతే కాంట్రాక్టర్లకు తెలియజేయడం జరిగింది. కాంట్రాక్టర్లు మాకు ఆరు నెలలుగా బిల్స్ ప్రభుత్వం ఇవ్వలేదని కార్మికులకు మేము ఇవ్వలేమని చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ల పైన సబ్ కాంట్రాక్టర్ల పైన ప్రభుత్వం చర్య తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ గా డిమాండ్ చేస్తా ఉన్నాం. 60 జీవో ప్రకారం వేతనాలు చెల్లిస్తున్న 15, 600 కార్మికులకు 11000 పి ఎఫ్ ఈ ఎస్ ఐ 3600 అదనంగా జిల్లాలు కాంట్రాక్టర్లకు ఒక కార్మికుని 1000 రూపాయలు దోపిడి గురవుతున్నాయి. అదేవిధంగా హాజరుకాని సమయానికి రాని పైసలు కూడా కట్ చేయడం జరుగుతుంది. ఇలాంటి దోపిడీ చేసి కార్మికులకు కనీసం ఒప్పంద మైనటువంటి 11,000 కూడా సరిగా ఇస్తలేని పరిస్థితి జిల్లాలో ఉంది ఇప్పటికైనా రాష్ట్ర వైద్యాధి విధాన పరిషత్ అధికారి రాష్ట్ర వైద్య శాఖ అధికారులు మంత్రులు వారిపై చర్య తీసుకోవాలని పెరిగిన ధరలు కనుగుణంగా సుప్రీంకోర్టు జీవ ప్రకారం కనీస వేతనం మనిషి బతకడానికి 21 ఇవ్వాలి లని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాం అన్న లేని యెడల జనవరి అనగా ఈనెల 27 28 నుండి ఆసుపత్రుల ముందు నిర్వాధిక సమ్మె నిర్వహిస్తామని జిల్లా అధికారులకు తెలియడం జరిగింది. ఇప్పటికైనా బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని అదేవిధంగా ప్రతి కార్మికునికి కార్మికురాలకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కాంట్రాక్టర్ కట్టాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్న ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.. ఎల్ దశరథ్. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజు కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షురాలు కే.రేణుక మరియు కార్మికులు గంగారం కాశి రావు సురేఖ సాయి బాబా కళ్యాణి సంగీత శారద పోశవ్వ మహేందర్ సాయిలు సాయిబాబా గంగారం ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.




## వైద్య ఖర్చులకు లయన్స్ క్లబ్ చేయూత




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ చేయూతనందించిం .ది. చందానగర్ హుడా కాలనీ లో నిర్వహించిన కార్యక్రమంలో అల్మాస్ గూడ కు చెందిన ఉమాదేవి అనారోగ్యం తో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న క్లబ్ ఫౌండర్ అధ్యక్షుడు కొండ విజయ్, కో ఆర్డినేటర్ రమణ చేతుల మీదుగా బాధితురాలకు రూ 10 వేల రూపాయలను అందచేశారు. తమ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హెూప్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బర్కా మల్లేష్ యాదవ్, సింగిదారి రాజశేఖర్, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 18):

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం అధికారులతో కలిసి డివిజన్ లోని గాయత్రీ నగర్ లో జరుగుతున్న నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులలో గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిసిరోడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో డిఈ దామోదర్ , ఏఈ హేము నాయక్, కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు నరసింహ , జంగారెడ్డి , వినయ్ కుమార్ , విక్రమ్ , వెంకట్ రెడ్డి , శ్రీనివాస చారి , శేషు , మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

దేశ ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీస్ట్ పద్మభూషణ్ అవార్డు గ్రహిత డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ కావడం జరిగింది.

## నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్న నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల వద్దకే పాలన అనే కార్యక్రమాలు చేపట్టి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న నినాదంతో అన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థ రద్దుచేసి మండల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అన్న నందమూరి తారక రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం 35 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చిన గొప్ప నాయకుడు మహనీయుడు మహానుభావుడు అన్నా నందమూరి తారక రామారావు ఎన్టీ రామారావు నాయకుడు అన్న నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలో అండగా నిలిచి నా పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ పేద ప్రజల పార్టీ పేదలకు అండగా ఉండే పార్టీ ఆరోజు అన్నగారి నడిపిన బాటలో ఈరోజు మేము అందరం కూడా నడవడం చాలా సంతోషకరమైన విషయం ఈ యొక్క అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశం కాండ్రాతి శ్రీకాంత్ కాంట్రాతి రాజు శిరబోయిన రాజు పిట్ట సత్యనారాయణ పోలె పాకసాయి కుమార్ సింగారపు మురళి గుర్రం నరసయ్య నేలపోగుల రమేష్ లింగ బత్తిని పురుషోత్తం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేదాంత భజన మందిరంలో ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



నీలగిరి వార్త, సూర్యాపేట:–

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ నందు వేదాంత భజన మందిరంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం, మరియు సీతారామచంద్ర మాస కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోదాదేవి రంగనాథ కళ్యాణ మహొత్సవం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, పట్టు వస్త్రాలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సమర్పించారు. వేద మంత్రోచ్చరణలు, సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోస్తకంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘువాచార్యులు, రామానుజా చార్యులు, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బోనగిరి వెంకటేశ్వర్లు, శీలా శంకర్, దంతాల సందీప్, అంతటి వెంకటేష్, వీరవెల్లి రామ్మూర్తి, ఓరుగంటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### శ్రీ సాయి కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీఓ వేణు మాదవ్



నీలగిరి వార్త, సూర్యాపేట:–

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అపారమైన అనుభవం కలిగిన డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ సారధ్యంలో నూతనంగా హైటెక్ బస్టాండ్ సమీపంలో శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీఓ వేణుమాధవ్ లు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ సాయి కంటి ఆసుపత్రిని వారు ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ తన అనుభవంలో 18వేల ఆపరేషన్లు చేసి ఎన్నో అవార్డులు అందుకున్నానని గుర్తు చేశారు. పేద ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని ప్రతి రోజు పేదలకు ఉచితంగా కంటి, రెటినా పరీక్షలు చేస్తానన్నారు. అనంతరం నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్వాది భావన, విక్రమాదిత్య, సాయిరాం, చీదెటి వెంకట్ రెడ్డి, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు





నీలగిరి వార్త, సూర్యాపేట:–

సుధాబ్యాంకు 25 వ వార్షికోత్సవం మరియు 22వ త్యాగరాజ ఆరాధనోత్సవాలను సుధాబ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, శ్రీనివాస్ చిమట యుఎస్ ఎ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోపూరి పల్లవి బ్రందం ఆలపించిన కర్ణాటక శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి శ్రోతలను ఆకట్టుకుంది. స్థానిక మారుతి విద్యామందిర్ విద్యార్థినులు చేసిన న్రత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసురాలు ద్వారం లక్ష్మిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు సుధాబ్యాంకు నుండి త్యాగరాజ స్వామి చిత్రపటంతో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, సుధాబ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్ లు కక్కిరేణి చంద్రశేఖర్, భోనగిరి భాస్కర్, డాక్టర్ మీలా సందీప్, అనంతుల ప్రభాకర్, కామ్లేకర్ శంకర్ లాల్, ఏపూరు శ్రవణ్ కుమార్, భనావత్ సుజాత, ఎండి పెద్దిరెడ్డి గణేష్, ప్రముఖ వ్యాపారులు తోట శ్యామ్ ప్రసాద్, గండూరి శంకర్ , గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల వెంకటనరసమ్మ గారి పెద్దకర్మకు హాజరై నివాళులర్పించిన నాయకులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18



మునగాల:మండలపరిధిలోని బారాకత్ గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ ఏనుగుల నాగేశ్వరరావు, ఏనుగుల వెంకటేశ్వరరావు, గార్ల తల్లి గారు కీర్తిశేషులు ఏనుగుల వెంకటనరసమ్మ గారి పెద్దకర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి, ఎమ్మార్పీఎస్ %డ% ఎం ఎస్ పి జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాత కోట్ల నాగరాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మునగాలమండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, బీసీ నాయకులు రాయల సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు మొలుగూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# దేవరకొండ ఖిల్లా పార్క్ ప్రారంభం



### ప్రారంభించిన ఎమ్మెల్యే
### పట్టణ ప్రజలకు ఆహ్లాద భరితమైన సుందర పార్కు
### ఐదు ఎకరాలలో ఐదు కోట్లతో నిర్మాణం
### లైటింగ్ వాటర్ ఫాల్స్ గ్రీనరీ
### చూపరులను ఆకట్టుకుంటున్న పార్క్
### పురపాలక ఆధ్వర్యంలో పార్కు నిర్మాణం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఖిల్లా దుర్గం పర్యటక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధిపరిచేందుకు తన వంతుగా కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదపరితమైన ప్రశాంతమైన ప్రకృతి భరితమైన సుందరమైన పార్కును నిర్మించి పట్టణ ప్రజలు పార్కుతో మరింత ఆనందంగా గడపవచ్చని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఖిల్లా దుర్గంలో ఐదు ఎకరాలలో ఐదు కోట్లతో నిర్మించినటువంటి పార్కును శనివారం మునిసిపల్ అధికారులు చైర్మన్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో సరదాగా పార్కును సందర్శించి తీపి అనుభూతిని పొందాలని ఆయన తెలిపారు. పురపాలక ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలతో మంచి పార్కును నిర్మించు కోగలిగామని తెలిపారు. దేవరకొండ ఖిల్లా దుర్గాన్ని సందర్శించే పర్యటకులకు పార్కు ఎంతో సుందరంగా రూపుదిద్దుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ కమిషనర్ వై సుదర్శన్, కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ, ఏ ఈ రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాన్ ,పున్న వెంకటేశ్వర్లు, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ముక్కామల వెంకటయ్య గౌడ్ కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలకవీడు మండలంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

### పర్యటన స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు
### హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ శ్రీనివాసులు ఎమ్మార్వో కమలాకర్





నీలగిరి వార్త పాలకీడు

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలంలోని పలు కార్యక్రమాలకు హాజరు అవుతున్నారు.ఉదయం 09.30 నుండి 10.30 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో కలిసి జాన్ పహాడ్ దర్గాలో ఉర్సు ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం 10.30 నుండి 11.30 వరకు జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనుల సమీక్ష హుజూర్ నగర్ నియోజకవర్గలోని అన్ని ఎత్తిపోతల పథకాల పనుల సమీక్ష.11.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు చెరువు తండాలో కార్యక్రమానికి హాజరు కానున్నారు. కావున రేపు ఉదయం 9 గంలకు జాన పహాడ్ దర్గా దగ్గరకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మాలోతు మోతి లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు తెలిపారు.

# ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18





మునగాల:మండలపరిధిలోని నరసింహాపురంగ్రామంలో శ్రీ కోదండ రామస్వామి కళ్యాణమండపం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు.ఇట్టికార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నల్లగొండజిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,హాజరై మాట్లాడారు, ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ. తరాలు గడిచిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని. సినీరంగం తోపాటు,రాజకీయాలలోతనదైన ముద్ర వేసుకొని ఎందరో బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించిన గొప్ప నాయకుడని. ఒక వ్యక్తి మరణించి 29 సంవత్సరాలు గడుస్తున్న ప్రజలు ఆయన వర్ధంతిని జయంతిని మరువకుండా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారంటే,ఆ మహానుభావుడు తెలుగుజాతి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింప చేయడమేనని,ఆయనను ఆదర్శంగా తీసుకొని సేవా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేమూరి సత్యనారాయణ సేవలు అభినందనీయమని అన్నారు. ముందుగా గ్రామంలో ఉన్న. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలిఘటించినివాళులర్పించారు,తదుపరి మండలపరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలోఉన్న ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో,ఉన్నవృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకుఅన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మాజీఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్, తెలుగురైతు ప్రధానకార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, కనగాల నరసింహారావు, నల్లూరి రవి, కిన్నెర వెంకటేష్, అల్లి చిన్నరామయ్య, బారి లక్ష్మయ్య, అల్లి కనకారావు, జంగిలి గోపి, షేక్ సైదా,రామయ్య, చెరువుపల్లి లింగయ్య, నాగేశ్వరరావు, పుల్లయ్య, లక్ష్మయ్య,ఆదినారాయణ,సైదులు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

### ముఖ్య అతిథులు మిర్యాలగూడ శాసనసభ్యులు
### సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ మైనింగ్ అధికారులు



నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం శూన్య పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో ని పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ ని ఆదానీ సంస్థ కొనుగోలు చేయగా దాని యొక్క మైనింగ్ విస్తీర్ణం పెంచుటకు గాను ది 18/1/2025 శనివారం రోజున పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగినది. సున్నపురాయి ఉత్పాదన పెంపు కోసం ప్రతిపాదన తవ్వకం పెరుగుదల మొత్తం సాలీన 1.864 ఎం టి పి ఎ నుండి2.263ఎం టి పి ఎ వరకు( సున్నపు రాయి 1.8ఎం టి పి ఎ, మినరల్స్ సబ్ గ్రేడ్ 0.433ఎం టి పి ఎ, మధ్యంతర నల్ల మన్ను 0.018ఎం టి పి ఎ, ఉపరితల మన్ను 0.012ఎం టి పి ఎ ) వరకు పెంపు కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క ప్రజాభిప్రాయ సేకరణకు శూన్యం పహాడ్, గణేష్ పహాడ్, దర్గా, మహంకాళి గూడెం, రావి పహాడ్ ల గ్రామాలలోని ప్రజలు, నాయకులు, పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల వారు రావడం జరిగినది. ఈ యొక్క ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు మైనింగ్ విస్తీర్ణానికి తమ మద్దతు తెలుపుతూనే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పరిసర గ్రామాలకు సహాయ సహకారాలు అందించాలని సూచించడం జరిగినది. పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే సంస్థ ఉత్పాదన కొనసాగించాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. బాదే జానయ్య అనే ప్రజా గాయకుడు, పర్యావరణ ప్రేమికుడు ఈ యొక్క మైనింగ్ విస్తీర్ణాన్ని పూర్తిగా వ్యతిరేకించడం జరిగింది.మీ యొక్క ప్రజాభిప్రాయ సేకరణ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహించగా పలువురు వ్యక్తులు తమ తమ అభిప్రాయాలను తెలపడం జరిగింది. అదాని సంస్థ జి ఎం మాట్లాడుతూ.. పర్యావరణం పరిరక్షిస్తూనే, సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాలు చేస్తామని, ఉద్యోగ కల్పనలో లోకల్ వారికీ ప్రముఖ్యత ఇస్తామని మాట ఇవ్వటం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బి ఎల్ ఆర్, సూర్యాపేట డిప్యూటీ కలెక్టర్, సూర్యాపేట జిల్లా మైనింగ్ అధికారి, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, నాయకులు ఎన్జీవోలు, 300 మంది పోలీసులు, ఎలక్ట్రానిక్ అంటే ప్రింట్ మీడియా వారు రావడం జరిగింది. ఎలాంటి అవాంచనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ.

# కామ్రేడ్ సీనియర్ నాయకుడికి ఘన నివాళులు

### కామ్రేడ్ మీసాల కాశయ్య



నీలగిరి వార్త పాలకీడు

పాలకవీడు మండల కేంద్రంలో పాలకవీడు మాజీ సర్పంచ్ సిపిఎం పార్టీ నాయకులు మీసాల కాశయ్య దశదినకర్మ లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాతంగి ఏసు రత్నం గుర్రం ధనమూర్తి ఎర్రడ్ల మల్లారెడ్డి దిద్దకుంట పురుషోత్తం రెడ్డి వెంకటేశ్వర్లు దొంగల వెంకటయ్య ఆర్లపూడి వీరభద్రం నన్నేపొంగ రమేష్ తదితరులు నివాళులర్పించారు.

# సిపిఎం పార్టీ రాష్ట్ర4వ మహాసభలను జయప్రదం చేయండి

### వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్నసిపిఎం పార్టీజిల్లానాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరావు




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్, ను సిపిఎం పార్టీ జిల్లానాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, హాజరై విడుదల చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 25న సంగారెడ్డి లో జరుగు సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని వారుకోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీసభ్యులు నందిగామ సైదులు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, గ్రామశాఖసభ్యులు కామల్ల ప్రసాద్, ముంత రాములు, అత్తర్ పాషా, మంద శ్రీరాములు, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 26 నుంచి రైతు భరోసా పథకం ప్రారంభం

### రైతునిరాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




నాంపల్లి నీలగిరి వార్త జనవరి 18:

జనవరి 26 నుంచి రైతు భరోసా పథకం ప్రారంభమవుతుందని దామెర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి పెద్దులు యాదవ్ అన్నారు గత ప్రభుత్వము సాగుకు పనికిరాని భూములకు వెంచర్ల గుట్టలకు రోడ్లకు రైతు బంధు నిధులను ఇచ్చి దుర్వినియోగం చేశారని ఏద్దేవ చేశారు కాం గ్రెస్ ప్రభుత్వం సాగుకు పనికిరాని భూముల పై సర్వే చేసి గ్రామసభ అనుమతితో తొలగిస్తారని పేర్కొన్నారు సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని ఈనెల 26 నుండి రైతు ఎకౌంటు డబ్బులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.

# ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18

మునగాల:గౌరవ జిల్లా కలెక్టర్ గారిఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన గ్రామసభలు తేదీ 21 నుండి 24 వరకు ఉదయం 9 గంటలకి మరియు మధ్యాహ్నం 2 గంటలకి అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించుటకు మరియు లబ్ధిదారులను ఎంపిక చేయుటకు తేదీలు ఖరారు చేయబడినది. అనీ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, తెలిపారు, ప్రజాపాలన,గ్రామసభలు రైతుభరోసా (సాగు యోగ్యం కాని భూముల గుర్తింపు) ఇందిరమ్మ ఆత్మీయభరోసా రేషన్ కార్డుల జారి ఇందిరమ్మ ఇండ్లమంజూరి గ్రామపంచాయతీ వారిగా గ్రామసభ నిర్వహణ గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీరాజ్ యాక్ట్ చట్టం 2018 సెక్షన్ 6 నియమనిబంధనల,్షెడ్యూల్ ప్రకారం పై పథకాల వివరాలు లబ్ధిదారుల ఎంపిక గ్రామపంచాయతీ యందు సకాలంలో నిర్వహించి గ్రామ సభలో చర్చించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాల్సిందిగా ఆదేశించి ఉన్నారు, అదేవిధంగా గ్రామపంచాయతీలో,ప్రజలు అధికారులు, అనధికారులు,గ్రామ పెద్దలు గ్రామసభకు అధిక సంఖ్యలో పాల్గొని, గ్రామసభలను విజయవంతంచేయాల్సిందిగా కోరనైనది, మునగాల, అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరనైనది.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వరంగల్ జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమం వరంగల్ తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం భవనంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో తూర్పు జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వము నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ సీనియర్ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు, కమిటీ సభ్యులు వేణుమాధవ్, కంకణాల సంతోష్, సీనియర్ నాయకులు భిన్న శివకుమార్ గడ్డం కేశవమూర్తి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ జిల్లా జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన ప్రదర్శన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ %×ూూ% ఆదేశాల మేరకు మధ్యాహ్నం 12:00 నుండి 1:30 గంటల వరకు మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని %ూఎం% జూనియర్ కాలేజ్ లో యువత గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్తు, చదువు యొక్క ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని, సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడినాము అలాగే మ్యాజిక్ షో చేసినాము ఈ కార్యక్రమానికి మట్వాడ %ూ ×% నవీన్ , కాలేజ్ ప్రిన్స్ పాల్ %ూ%.సంజీవ్ ,%ూూ×% సంపత్ , హెడ్ కానిస్టేబుల్స్ బాబురావు, విజయ్ కుమార్ , అధ్యాపక బృందం,%చీూ ఝఎవం%, పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కాలేజ్ యాజమాన్యం కళాబృందం ఇంచార్జి %ఔూ×% శ్రీమతి నాగమణి , సభ్యులు,%ఎజం% విలియమ్, రత్నయ్య %ూజ% పూల్ సింగ్ %ఎస్త్రం%, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, కాలేజ్ స్టూడెంట్స్ ఇతర హై స్కూల్ పిల్లలు కలిపి మొత్తం 200 మంది పాల్గొన్నారు.

# న్యూ లక్ష్మీపురం కేజీబీవీని సందర్శించిన తాసిల్దార్ సునీతా

**కోతుల బెడద లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.**

**మెనూ బోర్డు ప్రకారం విద్యార్థినులకు ఆహారం అందించాలి.**

**పాఠశాల ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.**




ముదిగొండ నీలగిరి వార్త జనవరి 18

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్ సందర్శించారు పాఠశాల ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థినులకు మెనూ ప్రకారం శుచి, రుచిగా భోజనం అందించాలని అన్నారు. సిబ్బందికి పలు విషయాలపై సూచనలిచ్చారు అనంతరం విద్యాలయంలో కోతుల బెడద ఉండడంతో కోతుల బెడద లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇందిరా,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొత్తకొండ వీరభద్రస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వీరభద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేద మంత్రోచరణలతో స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ కూల్చిన వ్యక్తిపై కేసు నమోదు

**స్థలం కోర్టు వివాదంలో ఉందంటూ కబ్జా ప్రయత్నం చేసిన ఘనుడు**





వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

స్థలం వివాదంలో ఉందంటూ దేశాయిపేట ప్రాంతంలో లక్షల రూపాయల విలువైన స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా బోర్డు పాతాడు కోట సతీష్ అనే వ్యక్తి. ప్రధాన పార్టీలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యకుడి నంటూ ఈ కబ్జా తతంగానికి తెర లేపాడు. కాశీబుగ్గకు చెందిన వ్యక్తి 20వ డివిజన్ లో ప్రధాన పార్టీ నాయకుడుగా ప్రచారమవుతూ కబ్జాలు చేస్తునట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. దేశాయిపేట నుండి ఏనుమాముల మార్కెట్ కు వెళ్ళే ప్రధాన రహదారిలో దాదాపు లక్షల రూపాయల విలువైన భూమిలో పాగా వేసినట్టు బాధితుడు తెలిపాడు. సర్వేనంబర్ 271/ఏ లో 85 గజాల స్థలం ఈ నెల 4న రిజిస్ట్రేషన్ చేసుకున్నానన్న బాధితుడు, అట్టి స్థలంలో 2022వ సంవత్సరంలో ఆ స్థలం కోర్టు వివాదంలో ఉందంటూ అందరినీ తప్పుతోవ పట్టించి, పోలీసులకు బయనా పత్రాలు చూపెట్టి నమ్మించే ప్రయత్నం చేశాడని, , నిర్మించిన ప్రహారి గోడను సైతం కూల్చి, బోర్డు పాతి వెళ్ళాడని, అందుకు లక్ష రూపాయల అస్థి నష్టంతో పాటు, స్థలం వివాదంలో ఉంటే ఎవరూ కొనుగోలు చేయరని, నష్ట పరిహారం చెల్లించే విధంగా పోలీసులు చర్యలు తీసుకుని, అక్రమంగా గోడను కూల్చిన బీజేపీ నాయకుడు ఆయిన కోట సతీష్ పై కేసు నమోదు చేయాలంటూ ఏనుమముల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశానని బాధితుడు తెలిపాడు. పూర్తీ వివరాలు సేకరించిన ఎనుమాముల పోలీసు స్టేషన్ ఎస్సై రాజు కేసు ఎఫ్ఐఆర్ (14/2025) నమోదు చేసినట్టు బాధితుడు తెలిపాడు.

# సంగీత త్రిమూర్తులలో అగ్రగణ్యులైన సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవములు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ మహానగరంలో హనుమకొండ బాలసముద్రంలోని సామాజగన్మోహన్ స్మారక భవనంలో శనివారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. వరంగల్ పశ్చిమ నియోజనవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అంతకుముందు సంగీత కళాకారులు సంగీత ఉపాధ్యాయులు శ్రీ ఉమ్మడి లక్ష్మణాచారికి త్యాగరాజస్వామివారి వేషం వేసి స్వామివారి ఉంఛవృత్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని కళాకారులు, సంగీత విద్వాంసులు, సంగీత అధ్యాపకులు, సంగీత ప్రియులందరూ బాలసముద్రంలోని ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఇంటి వద్దకు వచ్చేసి శ్రీ రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతుల నుండి మొదటి బిక్షను త్యాగరాజస్వామి వారికి సమర్పించారు. మేళతాళాలతో నగర సంకీర్తనతో త్యాగరాజ కీర్తనలను గానం చేస్తూ సభాస్థలికి కళాకారులందరూ విచ్చేశారు. కళాకారులందరూ పంచరత్న కీర్తనలు గానం చేసిన తదుపరి క్రమక్రమంగా త్యాగరాజ స్వామివారి కీర్తనలు ఆలపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సనాతన సాంప్రదాయ వారసత్వాన్ని కొనసాగుస్తున్న సాహిత్య కళాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వచ్చే త్యాగరాజస్వామివారి ఆరాధనోత్స వములు మరింత ఘనంగా నిర్వహించుకునేలా చూడాలని, కావాల్సిన సహాయ సహకారాలు స్థానిక శాసనసభ్యుడిగా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజరా హాస్పటల్స్ చైర్మన్ శ్రీ అప్పాల సుధాకర్, త్యాగరాజ శిష్యపరంపరలో ఆరవ తరానికి చెందిన ప్రొఫెసర్ వి. తిరుపతయ్య, ప్రముఖ ఫిజీషియన్ డా|| బి. శివసుబ్రహ్మణ్యం, వరంగల్ నగర ప్రముఖ వ్యాపారవేత్త, విద్యారణ్య ఆర్షధర్మరక్షణ సంస్థ అధ్యక్షులు శ్రీ నకిరేకంటి రాంమూర్తి, భద్రకాళీ దేవాలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఉపాధి పనులు

**రైతు అనుమతి లేకుండానే పొలంలో పనులు.**

**పొలం మధ్యలో కాలువ తీపిచ్చిన వైనం.**

**పొలం మధ్యలో కాలువ తీయడంతో వరద నీరు పొలంలోకి వస్తున్న వైనం.**





ముదిగొండ నీలగిరి వార్త జనవరి 18.

ఉపాధి హామీ పనులు పనిలేని కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు రైతులకు మంచి జరగాలని ఉద్దేశంతో ప్రారంభించినవి. కానీ కొందరి అత్యుత్సాహంతో వీటి ఉద్దేశం మారిపోతుంది. లెక్క చూపించడానికి పనులు చేస్తున్నారని అపవాదు నెలకొన్నది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కోట్నాల శివ బ్రహ్మచారి రైతు పొలంలో ఆ రైతు అనుమతి లేకుండానే కాలువ తీశారు. రైతులకి పనులు చేపించాలంటే ముందుగా రైతులు అనుమతి తీసుకుని ఆ పొలంలో పనిచేయాలి. కానీ అవేమీ పట్టకుండా రైతుకి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా పొలం మధ్యలో కాలువతో తవ్వించారు. తరువాత పొలం చూసుకున్న రైతు నా పొలంలో కాలువ ఎందుకు తీపించారని అడగగా అక్కడ గతంలో కాలువ ఉంది అందుకే తీపించాము అని సెక్రెటరీ చెప్పారు. ఇది నా పట్టా భూమి ఇక్కడ ఎలాంటి కాలువలేదు నా పొలంలో పనులు చేయించాలంటే నా అనుమతి లేకుండా ఎలా చేర్పిస్తారని నిలదీసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని అనటంతో మరల కాలువ పూడిపిస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు కాలువ పూడ్పించలేదు. సాగర్ నీరు ఆ కాలవకుండా వెళుతూ వరద నీరు పొలంలోకి చేరి పంట నష్టం జరుగుతున్నది. అయినా కానీ ఇప్పటివరకు కాలువను పూర్పించలేదు. దీంతో వరద నీరు నా పొలం గుండా వెళుతూ పంట నష్టం జరుగుతుందని రైతు లబోదిబోమంటున్నాడు. ఉన్నతాధికారులైన ఈ సమస్యపై దృష్టి సారించి రైతుపొలంలో తీసిన కాలువను తక్షణమే పూడ్పించి రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 18:

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగు జాతికి వన్నెతెచ్చిన మహెూన్నత వ్యక్తి. కాంగ్రెస్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఢిల్లీ రాజకీయ నవాబుల అరాచకానికి వ్యతిరేకంగా గొంతెత్తి పోరాటం చేసిన గొప్ప రాజకీయవేత్త శ్రీ ఎన్టీఆర్. ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలను తెలుగుజాతి ఎప్పటికీ మరచి పోదు. తెలుగు సినిమా రంగంలో లెజెండ్ గా వెలుగొందిన నటసార్వభౌముడు, తెలుగుజాతి కీర్తిని గల్లి నుండి ఢిల్లీ వరకు సుస్థిరం చేసిన సుప్రసిద్ధ నాయకుడు ఎన్టీఆర్. కిలో రెండు రూపాయల బియ్యం, ఆస్తిలో ఆడపడుచులకు సమానహక్కు, హార్స్ పవర్ 50 రూపాయలకు కరెంటు, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు లాంటి ఎన్నో విప్లవాత్మక పథకాలను తీసుకువచ్చిన వ్యక్తి శ్రీ నందమూరి తారక రామారావు. సమాజాన్ని చీడపురుగులా పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థలను కూకటి వేళ్ళతో పికిలించిన గొప్ప విప్లవకారుడు శ్రీ ఎన్టీఆర్. ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు, ఎన్టీఆర్ గారు దేశానికి అందించిన సేవలు అమోఘం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం మన అందరి బాధ్యత. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన శ్రీ ఎన్టీఆర్ కు వెంటనే కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, వాచేపల్లి లక్ష్మారెడ్డి, భాషబోయిన వీరన్న, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ జెడ్పిటిసి వరప్రసాద్, నాయకులు తాళ్లూరి జీవన్, బంక మల్లయ్య, శంకర్, బలుస మురళీకృష్ణ, నాగరాజు, బిక్షం, తాతా ప్రసాద్, ముత్యాల వెంకటప్పారావు, షారుఖ్, చుంచు విజయ్, చీకటి రాంబాబు, కిషన్ మరియు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 21న బీఆర్ఎస్ రైతు మహా ధర్నా



నాంపల్లి నీలగిరి వార్త జనవరి 18:

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు ఈ నెల 21న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో రైతులపక్షాననిర్వహిస్తున్న రైతు మహాధర్నాకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ హాజరైతున్నట్లుఈ కార్యక్రమంలో రైతు లందరూ ఆధిక్యసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆ పార్టీజిల్లా నాయకులుపూదరి సైదులు కోరారు.

# కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొడక్షన్ సభ్యుల సమావేశం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ వారి సభ్యుల సమావేశం శనివారం వరంగల్ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేషనల్ చైర్మన్ రామానుజ స్వామి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి లీగల్ సెల్ ప్రారంభించారు. ఈ సమావేశంలోరామానుజాచారి మన సభ్యులు చేయవలసిన పనుల గురించి మార్గ నిర్దేశం చేశారు. ఆ తర్వాత అనిత రెడ్డి మాట్లాడారు. ఇంకా ఈ సమావేశానికి నేషనల్ వైస్ చైర్మన్ అనిత రెడ్డి , స్టేట్ చైర్మన్ దేవా సాంబమూర్తి, డిస్టిక్ చైర్మన్ బోనగిరి రాజన్న, సౌత్ ఇండియా వైస్ చైర్మన్ గుండా సంతోష్ సభ్యులు జగదీశ్వర్, నాగరాజు, ధనుంజయ్, శైలజ, రమేష్ వీరన్న శంకర్ లింగం విజయ్, జ .యం .చారి, తదితరులు హాజరు అయ్యారు.

# జి డబ్ల్యు ఎం సి క్రికెట్ క్రీడలను ప్రారంభించిన మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



హనుమకొండ నీలగిరి వార్త.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ 2వ డివిజన్ రెడ్డిపురంలోని టి వి ఎస్ ఎస్ గ్రౌండ్స్ లో నిర్వహించిన జీడబ్ల్యూఎంసి క్రికెట్ గేమ్స్ ను శనివారం లాంఛనంగా ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.

# రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ. ముదిగొండ తాసిల్దార్ సునీత



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 18.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల లిస్టులో పేరు రానివారు ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని ముదిగొండ మండల తహసిల్దార్ సునీతా ఎలిజిబెత్ ఒక ప్రకటనలో తెలిపారు రేషన్ కార్డుల సర్వేలో వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన వారి నుండి దరఖాస్తు తీసుకుని రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

# బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 18

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో శనివారం బీసీ వెల్ఫేర్ నేల కొండపల్లి ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు కల్లు గీస్తున్న గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ట్రైనర్స్ ట్రైనింగ్ ఇచ్చి వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కిట్లు గీత కార్మికుల రక్షణకు దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు ఈ రక్షణ కవచాలు ఎంతో మేలు చేకూరుస్తాయని అన్నారు. అనంతరం కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ట్రైనర్స్ ఆలూరి కోటయ్య, నోముల వెంకన్న, మొక్క నాగేశ్వరరావు, వంగా పవన్, మరికంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలతో 50 మంది గీత కార్మికులకు ట్రైనింగ్ ఇచ్చి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్,ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు,మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, న్యూ లక్ష్మీపురం కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామి పలు సొసైటీల అధ్యక్షులు మరియు కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ సర్వేలో పాల్గొన్న తహశీల్దార్, ఎంపీడీఓ, ఏవో



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 18

ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు కొత్త పథకాలు గురించి ఫీల్డ్ సర్వే జరుగుతుండడంతో సర్వే సమగ్రంగా నిర్వహిస్తున్నారా లేదా అని చిరుమర్రి,న్యూ లక్ష్మీపురం, సువర్నాపురం తదితర గ్రామాల్లో రైతు భరోసా,వ్యవసాయ భూములను,వెంచర్లను పర్యవేక్షిస్తూ ఫీల్డ్ సర్వే ని పరిశీలించిన తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి,మండల వ్యవసాయాధికారి వేణు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెరిఫికేషన్‌లో భాగంగా అధికారులు ఇండ్లకు సర్వే కోసం వస్తారని.. గ్రామ ప్రజలు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. గ్రామ కార్యదర్శి ద్వారా ప్రజలకు ఇప్పటికే సమాచారం తెలియజేసినట్లు తెలిపారు. వారి వెంట ఏఈఓ లిఖిత,గ్రామ పంచాయితీ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ సిటీ పనులు గడువులోగా పూర్తి చేయండి

**కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే**


**పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష.**



వరంగల్ నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎండి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద 944.67 కోట్ల రూపాయలతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో ఇప్పటికే 57 పనులు పూర్తయినాయని, మిగిలిన వివిధ పురోగ దశలలో కొనసాగుతున్న 51 పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి వరకు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ఈ సమీక్షలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పీఎంసి భాస్కర్ రెడ్డి, ఈ ఈలు మహేందర్, శ్రీనివాస్, శంతోష్ బాబు, డీఈ రవి కిరణ్, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలోని ఏషియన్ థియేటర్లో సామాన్యులు సినిమా చూసే పరిస్థితి లేదు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలంలోని ఏషియన్ థియేటర్లో భోగి పండుగ నుంచి సినిమా టికెట్లు కౌంటర్లో అమ్మడం లేదు. ఆన్లైన్లోనే బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలుపుతున్నారు. ఆన్లైన్లో వెతికితే టికెట్లు ఆన్లైన్ లో కూడా దొరకడం లేదు.. భద్రాచలంలో చుట్టుపక్కల 50 కిలోమీటర్ల వరకు సినిమా హాలులు లేవు. చుట్టుపక్కల గ్రామాల వారంతా గిరిజనులే. వారికి ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకోవడం రాదు. దూర ప్రాంతాల నుంచి టికెట్ కొనుక్కొని సినిమా చూద్దామని వస్తున్న గిరిజనులకు సినిమా టికెట్లు దొరకడం లేదు..సినిమా టికెట్ల కోసం ఎదురుచూసి ఎదురుచూసి వెను తిరిగి వెళ్ళిపోతున్నారు. గిరిజన ప్రాంతంలో సినిమా హాల్ నడుపుతున్న యాజమాన్యాలు గిరిజనులకు కౌంటర్ ద్వారా టికెట్లు అమ్మకుండా ఆన్లైన్లో ఉంచుతున్నారు..ఆన్లైన్లో కూడా టికెట్లు దొరకడం లేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..సినిమా రిలీజ్ రోజు టికెట్లను ఆన్లైన్లో తో పాటు కౌంటర్ లో కూడా తప్పకుండా విక్రయించాలని స్థానికులు కోరుతున్నారు.. టికెట్లు నేరుగా కౌంటర్లలో అమ్మకపోవడంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నారు.

## సీతారామచంద్ర స్వామి వారికి 1లక్ష రూపాయలు విరాళం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

అనపర్తి వాస్తవ్యులు పులగం రామకృష్ణారెడ్డి దంపతులు స్వామి వారి అన్నదాన నిమిత్త %=౦%/1,00,000/.. విరాళంగా అందించారు .. కుతుకుటూరు. విలేజ్ అనపర్తి. మండలం.. ఈస్ట్ గోదావరి జిల్లా.

## కొమురవెల్లి క్షేత్రం పట్నంవారానికి సిద్ధమైంది

జనగాం నీలగిరి వార్త.

సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నంవారంగా పిలుస్తారు. మల్లన్న యాదవుల ఆడబిడ్డ అయిన మేడలాదేవిని వివాహమాడిన నేపథ్యంలో యాదవులకు ఈవారం అత్యంత ప్రీతికరం. హైదరాబాద్‌కు చెందిన వేలాదిమంది యాదవ భక్తులు శనివారం ఇంటిల్లిపాదిగా అక్కడకు చేరుకుంటారు కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోకుండానే స్వామివారిని నేరుగా ధూళి దర్శనం చేసుకుంటారు.ఆదివారం తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించి పుణ్యస్నానమాచరిస్తారు. బోనం తయారుచేయడానికి స్థానికంగానే కూరగాయలు, మట్టికుండలు కొనుగోలు చేస్తారు. మల్లన్నకు బెల్లంపాయసంతో బోనం తయారుచేసి పట్నంవేసి సహంఫక్తి భోజనం చేస్తారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యం సమర్పిస్తారు.



అలాగే స్వామివారి తోబుట్టువు అయిన ఎల్లమ్మకు బోనాలు నివేదిస్తారు. మరుసటి రోజైన సోమవారం హైదరాబాద్‌కు చెందిన యాదవ పూజారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం వేసి అగ్నిగుండాలను దాటుతారు. తరువాత వచ్చే ఆదివారాన్ని లష్కర్ వారంగా పిలుస్తారు.

## ఆచరణకు నోచుకోని ప్రజాపాలన దరఖాస్తులు

**ఇండ్ల స్థలం ఉన్న ప్రతి లబ్ధిదారులుకి ఒకేసారి ఐదు లక్షలు ఇవ్వాలి**

**రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా**





ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో జనవరి 18

విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం నవతెలంగాణ ఖమ్మం ఖమ్మం నగరంలోని ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు ఆచరణకు నోచుకోవడం లేదని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం ఆరోపించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన పేరుతో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారని, దీంతో పాటు ఆన్లైన్లలో కూడా ప్రజలు ధరఖాస్తులు చేసుకున్నారని, కాని ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డుల సర్వే చేస్తున్నరని ఇది సరికాదన్నారు. ఖమ్మం నగరంలో కేవలం 5,295 ధరఖాస్తులను మాత్రమే సర్వే చేస్తున్నరని ,కాని రేషన్ కార్డుల కోసం ప్రజా పాలన, ఆన్లైన్లో చేసుకున్న వాటిని సర్వే చేయడం లేదన్నారు. నగరంలో సుమారు 20 వేల మంది రేషన్కార్డుకు అర్హులు ఉన్నరన్నారు. అన్ని దరఖాస్తులను కలిపి ప్రభుత్వం సర్వే చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో గతంలో సుమారు ఐదు వేల మంది పేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చిందని ,కాని వారికి ఇంత వరకు ఇంటి స్థలం చూపించలేదన్నారు. వారికి ఇంటి స్థలాలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నగరంలో 58 వేల మంది ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వారికి ఇళ్ళు మంజూరు చేసి ఇంటికి కోసం ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలను విడతల వారిగా కాకుండా ఒకే సారి చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుభరోసా కింద ప్రతి ఏకరాకు రూ. 15 వేలు ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున సర్వేలలో రాజకీయాలకు అతితంగా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ జబ్బార్, ఎస్కె మీరా సాహెబ్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, వన్ టౌన్ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా,

టూ టౌన్ కార్యదర్శి బాడపట్ల సుదర్శన్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను , అర్బన్ మండల కార్యదర్శి బత్తుల ఉపేందర్, నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాట్లు విరమించుకోవాలి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త


మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజనుల హక్కులు,చట్టాలకు తీవ్ర విఘాతం పాల్వంచ,కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఏజెన్సీ భాగాలను కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ ఏజెన్సీ,మున్సిపాలిటీ వివాదం కోర్టులో నడుస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ చేయడం చట్ట విరుద్ధం. 74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243%గ్గజ% ప్రకారం ప్రకరణ 244(1) 244(2) ప్రకారం ఏజెన్సీ 5 వ షెడ్యూల్డ్ ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు,వర్తింపులో మినహాయింపు ఉందని స్పష్టంగా చట్టం చెబుతున్న రామవరం ఏజెన్సీ పరిధిలో ఉన్న 7 వార్డులను మున్సిపల్ కార్పొరేషన్ లో కలపడం రాజ్యాంగ విరుద్ధం. మున్సిపల్ కార్పొరేషన్ పేరుతో రాబోయే నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా %బా% నియోజకవర్గం కాకుండా చేసే కుట్ర.ఈరోజు హైదరాబాద్ రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో భేటీ అయినా గిరిజన సంఘాల జేఏసీ నాయకులతో గవర్నర్ సుదీర్ఘంగా చర్చించి 5వ షెడ్యూల్లో భూభాగాన్ని మున్సిపల్ కార్పొరేషన్ చేయడం రాజ్యాంగ రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక కోరుతామని పేర్కొన్నారు, కొత్తగూడెం,పాల్వంచ సుజాతనగర్ రామవరం ప్రాంతాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ చేయడం ముమ్మాటికి గిరిజన హక్కులను,చట్టాలను కాలరాయడమేనని ఏజెన్సీ ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ చేస్తే గిరిజనులకు రావలసిన ఫలాలు,హక్కులు, చట్టాలు నీరుగారే ప్రమాదం ఉందని 74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243%గ్గజ% ప్రకారంప్రకరణ244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలు, 244(2) ప్రకారం షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధమని కార్పొరేషన్ వ్యవస్థకు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరే విధంగా గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 పిజ్జా,చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని ఉపాధి హామీ పథకం లాంటి కేంద్ర పథకాలు గిరిజనులకు కేంద్రం ప్రభుత్వం ద్వారా నేరుగా అందే నిధులను గిరిజనుల అందకుండా పోయి రాజకీయంగా గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎస్టీ నియోజకవర్గంగా కాకుండా అడ్డుకునే ప్రయత్నం అని గిరిజనులు గ్రహించాలని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధం .రియల్ ఎస్టేట్, కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై గిరిజనేతరుల మెప్పు కొరకే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటును తెరమీదకు తీసుకొస్తున్నారని గవర్నర్ కి వివరించడం జరిగింది, గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసి గిరిజన హక్కులను కాపాడాలని గవర్నర్ ని కోరారు, కలిసిన వారిలో భూక్య సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, రమేష్ నాయక్ - న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బానోత్ హుస్సేన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్,బడిసా బిక్షం, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు. బానోత్ రాములు, నాయక్ %యా ఖీ% రాష్ట్ర కార్యదర్శి , %యుఖీ% ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్య మంగ్య నాయక్,%యా ఖీ% జిల్లా నాయకులు సపావత్ బాలకృష్ణ, సేవాలాల్ సేన నాయకులు బట్టు కృష్ణ, బట్టు వీరన్న, వీరు నాయక్, జరుపుల పరమేష్, పాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఈరోజు కూనవరం రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ తెల్ల వెంకటరావు భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం , కోనేరు రాము , అడుసుమల్లి జగదీష్ రావు, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేసప్పా, భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య, టి శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తుము శ్రీను, టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం

వెంకట్రావు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు చేసిన అనేక సంక్షేమ పథకాలు గిరిజన, దళిత, బిసి,



వర్గాలు మహిళలకు చేరువయ్యాయని అయినా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని మండల వ్యవస్థ తీసుకొచ్చి సుధీర్ ప్రాంతాలు ప్రయాణించాల్సిన ప్రజల యొక్క కష్టాలు పోగొట్టి మండల వ్యవస్థ తీసుకొచ్చి వారికి అన్ని శాఖలు ఒక దగ్గరగా తీసుకొచ్చి ప్రజలకు సమస్య పరిష్కారానికి కృషి చేశారని వారు ఆయన యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు, నినాదం తోటి సమీక్ష పథకాలను పేద ప్రజలందరికీ తీసుకొచ్చి మహిళలకు ఆస్తిలో సమాన కు హక్కు భద్రాచల ని అభివృద్ధి చేసిన కూడా తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రసిద్ధ ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని సందర్శించుకున్న లలిత జువెలరీ అధినేత కిరణ్ కుమార్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళి దేవాలయం ను లలిత జువెలరీస్ అధినేత కిరణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని వరంగల్లో నెలకొల్పనున్న లలిత జువెలరీస్ ఆహ్వాన పత్రికను అమ్మవారికి తొలుత అందజేసి అమ్మవారి ఆశీర్వాద తీసుకున్నారు.

## విక్రాంత్ కుమార్ సింగ్ ఏఎస్పీకి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను బహుకరించిన హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త .

ఏఎస్పీ కార్యాలయం లో విక్రంత్ కుమార్ సింగ్ ఏ ఎస్పీ నీ కలసి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను( అవుట్ డోర్ ప్లాంట్) అందజేయడం జరిగినది. గతం లో ఏఎస్పీ కార్యాలయం లో చేపట్టిన పూలతోటలు మరియు పండ్ల తోటల పెంపకం వాటి పోషణ మొదలగు విషయాల గురించి వివరంగా చర్చించడం జరిగినది. మరియు గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాలు పచ్చదనా నికి గత 12 సం.లు గా భద్రాద్రి లో గ్రీనభద్రాద్రి కృషిని అభినందించారు. ఏఎస్పీ స్వయంగా





మొక్కల ప్రేమికులు ఇండోర్ మొక్కలు గురించి ఆసక్తి కనబరిచారు. మీరు గతంలో ఎస్పీ కార్యాలయం లో చేపట్టిన తోటలకు సహకారం అందించి నట్లుగానే అదే స్ఫూర్తిని కొనసాగిం చవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం వాటి పోషణ, నిర్వహించ వలసిన యాజమాన్య పద్ధతులు గురించి వారికి విపులంగా వివరించడం జరిగినది. నా తరపున మీకు కావలిసిన సలహాలు సూచనలువి ఎల్లపుడు అందిస్తానని తెలియ జేయడం జరిగినది.

## స్థానిక గ్రంథాలయం, తాతగుడి సెంటర్‌లో స్టడీ రూమ్ టాయిలెట్స నిర్మాణానికి.. సూచనలు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

స్థానిక గ్రంథాలయాన్ని 20 రోజులు క్రితం సందర్శించిన,"%ూా%"%×ణూా% ,కొద్ది రోజులుగా గ్రంథాలయంలో, పోటీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు,%ఁ% మరియు పేపర్ రీడర్స్‌కు కనీస వసతులు లేకపోవడాన్ని గమనించి, విద్యార్థులను, మరియు గ్రంథాలయ అధికారిని సమస్యలు, మరియు వారికి కావలసిన వసతులు గురించి అడిగి తెలుసుకుని,గ్రంథాలయ స్థలాన్ని కూడా పరిశీలించి,స్టడీ రూమ్ ఏర్పాటుతోపాటు, టాయిలెట్స్, నిర్మాణం చేయలని నిర్ణయించివెళ్లారు .. మళ్ళీ ఈరోజు "18-01-2025" పక్క ప్రణాళికతో అధికారులతో పాటు తిరిగి వచ్చి " విద్యార్థులు చదువుకోడానికి అదనంగా స్టడీ రూమ్ ఏర్పాటుతోపాటు, టాయిలెట్స్, నిర్మాణం చేయడానికి అధికారులకు సూచనలు,సలహాలు ఇవ్వడంతో పాటు, ఈరోజునే పనిని ప్రారంభించి, వీలైనంత త్వరగా పని ని పూర్తిచేయాలని ఆదేశాలను ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో"%×ణూా% అధికారి %ూజు% శ్రీనివాస్ , పంచాయతీ %జుూ% శ్రీనివాస్ , లైబ్రరియన్ జానీ, వెంకట్ ఉలవల, సతీష్ మరియు విద్యార్థులు, స్థానికలు పాల్గొనడం జరిగింది.

## గోకుల రామం లో జరిగిన రాపత్తు సేవ కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన రాపత్తు సేవ నిమిత్తం గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ ,ఈరోజు శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. స్వామి వారి పూజ కార్యక్రమాలు అనంతరం భరతనాట్యం కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలతో వచ్చిన భక్తులను అలరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు మరియు భద్రాచలం నుంచి వచ్చిన రాముల వారి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

